

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే కథ

తెలుగు దినపత్రిక


TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 251 | శుక్రవారం 06 నవంబర్ 2026 | పేజీలు 8 | వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

94 శాతం స్ట్రైక్ రేట్‌ను దాటాలి..

- పరిషత్ ఎన్నికలకు సీఎం చంద్రబాబు కొత్త టార్గెట్
- పరిషత్ ఎన్నికల్లో కూటమి భారీ విజయానికి కృషి చేయాలన్న సీఎం చంద్రబాబు
- మున్సిపల్ ఫలితాలను మించిన విజయం సాధించాలని పిలుపు
- విభేదాలు పక్కనపెట్టి సమన్వయంతో పనిచేయాలని నేతలకు సూచన
- రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్
- ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు



రాష్ట్రంలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలను మించి, పరిషత్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. బుధవారం మూడు పార్టీల ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. స్థానిక స్థాయిలో ఏవైనా అభిప్రాయ భేదాలుంటే వాటిని పక్కనపెట్టి, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు, సుపరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మనం ప్రజలకు అండగా నిలిస్తే వారూ మనకు

- మిగతా2లో...



ఎన్నికల విధుల్లో టీచర్ మృతి..

- చంద్రబాబు, నారా లోకేశ్ తీవ్ర విచారం
- అనంతపురం జిల్లాలో ఎన్నికల విధుల్లో విషాదం
- అస్వస్థతకు గురై పోలింగ్ అధికారిణి హరిత మృతి
- కదిరదరకుంట పోలింగ్ కేంద్రంలో ఘటన
- కుటుంబానికి అండగా ఉంటామని సీఎం చంద్రబాబు హామీ
- ప్రగాఢ సానుభూతి తెలియజేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్

2లో..



తిరుమలలో సాధారణ భక్తుల రద్దీ...

- దర్శనానికి ఎంత సమయమంటే..!
- శ్రీవారి సర్వదర్శనానికి ప్రస్తుతం 6 గంటల సమయం
- 8 కంపార్ట్‌మెంట్లలో భక్తుల నిరీక్షణ
- నిన్న శ్రీవారిని దర్శించుకున్న 68, 004 మంది భక్తులు

2లో..

- హుండీ ద్వారా రూ. 3.91 కోట్ల ఆదాయం

రాప్తాడు బాలికకు ఆపరేషన్ విజయవంత



- రాప్తాడు బాధితురాలికి ఆర్థోపెడిక్ సర్జరీ విజయవంతం
- ప్లాస్టిక్ సర్జరీ బృందం కూడా పరిస్థితిని సమీక్ష
- ప్రస్తుతం బాలిక పీఐసీయూలో చికిత్స
- వైద్య బృందంతో టచ్‌లో ఉన్నామన్న మంత్రి లోకేశ్

2లో..

ఓటు వేయని జగన్‌కు ఎన్నికలపై మాట్లాడే నైతిక హక్కు లేదు

- ప్రజా తీర్పును గౌరవించడంలో జగన్ డీఎన్ఏలోనే లేదన్న నరేంద్ర
- అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాలు గొప్ప.. ఇప్పుడు దౌర్జన్యమా అని ప్రశ్న
- అసెంబ్లీ, స్థానిక ఎన్నికల ఓటమిని జీర్ణించుకోలేకే వైసీపీ ఆరోపణలు
- కూటమి ప్రభుత్వంపై బురద చల్లడం మానుకోవాలని హితవు



ఓటు హక్కు వినియోగించుకోని జగన్ కు ఎన్నికల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్రంగా విమర్శించారు. ప్రజా తీర్పును గౌరవించడం జగన్ డీఎన్ఏలోనే లేదని, ఆయన మాటల్లో ఆత్మస్తుతి, పరనింద తప్ప మరేమీ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా బదులిచ్చారు. "ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత పవిత్రమైనది

- మిగతా2లో...

కొరియా గ్రామాల్లో ఓటర్లను అడ్డుకుంటున్న ఒడిశా పోలీసులు..

2లో..

- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వార్నింగ్
- ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో మళ్ళీ ఉద్రిక్తత
- గిరిజనులపై దాడులు చేస్తే సహించబోమన్న మంత్రి సంధ్యారాణి
- సీఎం చంద్రబాబు కొరియాపై ప్రత్యేక దృష్టి సారించారని వెల్లడి





బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి హౌస్ అరెస్ట్.. శబరిని ఎందుకు వదిలేశారంటూ వైసీపీ ప్రశ్న

- ఓటు వేయడానికి వెళ్లిన బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి గృహనిర్బంధం
- కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా అరెస్టులు చేస్తోందన్న వైసీపీ
- రిగ్గింగ్ కోసమే మండలాల్లో ముఖ్య నేతల అరెస్ట్ అని ఆరోపణ

2లో..

ఏపీలో ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్.. ఎల్లుండి కౌంటింగ్



- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సాగిన ప్రక్రియ
- ప్రాథమిక అంచనాల ప్రకారం 65--68% పోలింగ్ నమోదు
- నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు

2లో..

94 శాతం స్ట్రైక్‌రేట్‌ను దాటాలి..

-మొదటిపేజీ తరువాయి

తోడుంటారని పేర్కొన్నారు.మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా నేడు పరిషత్ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. మొత్తం 7,770 ఎంపీటీసీ, 582 జెడ్పీటీసీ స్థానాలకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ నేత వీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో టీచర్ మృతి..

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో నేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల విధుల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అనంతపురం జిల్లాలో పోలింగ్ అధికారిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఓ ఉపాధ్యాయురాలు అకస్మాత్తుగా మరణించారు. ఈ ఘటన గురువారం కూడేరు మండలంలో జరిగింది.ఎ వివరాల్లోకి వెళితే, కూడేరు మండలం కాడదారకుంట గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా (ఏపీఓ) హరిత గౌడ్ (58) విధుల్లో ఉన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జరుగుతుండగా ఆమె తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ పోలింగ్ కేంద్రంలోనే కుప్పకూలిపోయారు. వెంటనే అప్రమత్తమైన అక్కడి వైద్య సిబ్బంది ఆమెను కుదేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. గుండెపోటు రావడంతో మధ్యాహ్నం సుమారు 12:50 గంటలకు ఆమె తుదిశ్వాస విడిచినట్లు అధికారులు తెలిపారు. మృతురాలు హరిత, డి.హిరేహాళ్ మండలం పూలకుర్తి గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా (ఎస్జీటీ) పనిచేస్తున్నారు. ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయురాలు మరణించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హరిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ‘‘అనంతపురం జిల్లా కూడేరు మండలం కాడదారకుంటలో ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న టీచర్ హరిత గౌడ్ గారు గుండెపోటుతో కన్నుమూయడం చాలా బాధాకరం. అస్వస్థతకు గురైన వెంటనే అత్యవసర వైద్యం అందించినా ఫలితం లేక మృతి చెందడం ఈ విషాదం నెలకొంది. వారికి నివాళులు అర్పిస్తున్నాను. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను’’ అంటూ సోషల్ మీడియాలో స్పందించారు.

ఓటు వేయని జగన్‌కు ఎన్నికలపై మాట్లాడే నైతిక హక్కు లేదు

-మొదటిపేజీ తరువాయి

పేదవాడి నుంచి రాష్ట్రపతి వరకు అందరికీ ఓటు ఉంటుంది. కానీ, బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో వచ్చి, పోలింగ్ బూత్ దగ్గరకు వెళ్లి ఓటు వేయకుండా వెనక్కి వచ్చిన ఏకైక రాజకీయ నాయకుడు జగన్. ఇది ప్రజాస్వామ్యం పట్ల, ప్రజల ఓటు పట్ల ఆయనకు ఉన్న చిన్నచూపును స్పష్టం చేస్తోంది. ఓటు వేయని నాయకుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారు’’ అని ధూళిపాళ్ల అన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా, ఈవీఎంల వల్లే కూటమి గెలిచిందని జగన్ ప్రచారం చేశారని, ఇప్పుడు బ్యాలెట్ పద్ధతిలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఓటమి తర్వాత అదే పంథాను అనుసరిస్తున్నారని విమర్శించారు. ‘‘అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాలు జరిగితే అద్భుతం అన్నారు. ఇప్పుడు అదే జరిగితే దౌర్జన్యం అంటున్నారు. ఇది ద్వంద్వ నీతి కాదా?’’ అని ఆయన ప్రశ్నించారు. వారి హయాంలో స్టేట్ ఎలక్షన్ కమిషన్‌ను నిర్వీర్యం చేశారని, నాటి కమిషనర్ ప్రాణభయంతో కేంద్రానికి లేఖ రాసిన విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ భారీ సంఖ్యలో నామినేషన్లు వేసిందని, వాస్తవాలను కప్పిపుచ్చి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తోందని నరేంద్ర కుమార్ అన్నారు. ‘‘ఎంపీటీసీ స్థానాల్లో 17,726, జెడ్పీటీసీల్లో 1,445, కార్పొరేషన్లలో 367 చోట్ల మీ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. పోలీసులే మీకు రక్షణగా ఉండి నామినేషన్లు వేయించారు. నిజంగా ప్రభుత్వం రిగ్గింగ్ చేసి ఉంటే, మీ పార్టీకి చెందిన ఒక మేయర్ సహా నలుగురు అభ్యర్థులు ఎలా గెలిచారు?’’ అని నిలదీశారు. ఎన్నికలను అడ్డుకోవడానికి డీలిమిటేషన్, బీసీ రిజర్వేషన్లపై వైసీపీ 61 కేసులు వేసిందని, అయినా సుప్రీంకోర్టు ప్రజాక్షేత్రంలో తేల్చుకోమని చెప్పడంతో ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని వివరించారు. ‘‘వైసీపీ నమ్ముకున్నది విధ్వంసాన్ని. మేము నమ్ముకున్నది ప్రజలను, అభివృద్ధిని, సంక్షేమాన్ని. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను చూసే ప్రజలు స్థానిక ఎన్నికల్లోనూ వైసీపీని నాలుగు స్థానాలకే పరిమితం చేశారు’’ అని తెలిపారు. 2024లో ప్రజలిచ్చిన షాక్ ట్రీట్‌మెంట్‌ను మరోసారి స్థానిక ఎన్నికల్లో ఇచ్చారని, ఓటమిని జీర్ణించుకోలేక వైసీపీ నేతలు నిరాశతో మాట్లాడుతున్నారని అన్నారు. అసెంబ్లీకి రాకుండా, అప్పుడప్పుడు వచ్చి ప్రభుత్వంపై బురద చల్లి వెళ్లే ధోరణిని జగన్ మానుకోవాలని ధూళిపాళ్ల సూచించారు. ప్రజాతీర్పును గౌరవించి, ప్రజా సమస్యలపై పోరాడాలని, అనవసరమైన ఆరోపణలతో ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేయవద్దని ఆయన హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఏపీలో ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్.. ఎల్లుండి కౌంటింగ్

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో కీలక ఘట్టమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. చెదురుమదురు ఘర్షణలు, వాగ్వాదాలు మినహా పోలింగ్ ప్రక్రియ చాలా వరకు ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం 65 నుంచి 68 శాతం మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనగా, కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల బరిలో నిలిచిన సుమారు 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 77 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఈరోజు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగినప్పటికీ, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బాంబులతో దాడులు జరిగాయి. కొన్ని చోట్ల ఇరువర్గాల కర్రలు, రాళ్లతో దాడులకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అయితే, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనల వల్ల పోలింగ్‌కు పెద్దగా అంతరాయం కలగలేదు. పోలింగ్ ముగిసిన వెంటనే అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీళ్లు వేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ వాటిని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఏవైనా కేంద్రాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే, నవంబర్ 6న అక్కడ రీ-పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఫలితాల ఆధారంగా నవంబర్ 11, 12 తేదీల్లో ఎంపీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. దీంతో స్థానిక ప్రజాప్రతినిధుల ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

కొఠియా గ్రామాల్లో ఓటర్లను అడ్డుకుంటున్న ఒడిశా పోలీసులు..

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని వివాదాస్పద కొఠియా గ్రామాల్లో మరోసారి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎన్నికల వేళ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళుతున్న గిరిజనులను ఒడిశా పోలీసులు అడ్డుకుంటూ, వేధింపులకు గురిచేయడం కలకలం రేపింది. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కొఠియా గ్రామాల్లో పర్యటించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఒడిశా అధికారుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ... కొఠియాలోని 29 గ్రామాల్లో ఒడిశా అధికారులు, పోలీసుల ఆగడాలు మితిమీరిపోయాయని విమర్శించారు. గిరిజనులను బెదిరించడం, దాడులు చేయడం, చివరకు కిడ్నాప్‌లకు పాల్పడటం దారుణమన్నారు. ‘‘ఎన్నికలు వద్దనుకుంటే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలి కానీ, అమాయక గిరిజనులపై ప్రతాపం చూపడం ఏమిటి?’’ అని ఆమె ప్రశ్నించారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దును భారత్-పాకిస్థాన్ సరిహద్దులా మార్చవద్దని హెచ్చరించారు. గిరిజనుల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును అడ్డుకునే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. కొఠియా గ్రామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారని, మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని మంత్రి తెలిపారు.

తిరుమలలో సాధారణ భక్తుల రద్దీ.

-మొదటిపేజీ తరువాయి

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా కొనసాగుతోంది. శ్రీవారి సర్వదర్శనం కోసం భక్తులు 8 కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండగా, దర్శనానికి సుమారు 6 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. నిన్న బుధవారం నాడు మొత్తం 68,004 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 25,964 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకోగా, శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.91 కోట్లుగా నమోదైంది. అదేవిధంగా, నిన్న ఒక్కరోజే 3.31 లక్షల లడ్డూలను విక్రయించినట్లు టీటీడీ తెలిపింది. సుమారు 1.51 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించగా, తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో 2,282 మందికి వైద్య సేవలు అందించినట్లు వెల్లడించింది.



రాప్తాడు బాలికకు ఆపరేషన్ విజయవంత

-మొదటిపేజీ తరువాయి

ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన రాప్తాడు బాలికకు నిర్వహించిన ఆర్థోపెడిక్ సర్జరీ విజయవంతమైంది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ‘ఎక్స్’ వేదికగా వెల్లడించారు. బాలికకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ప్రస్తుతం బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికకు వైద్యులు ఆర్థోపెడిక్ సర్జరీ పూర్తి చేశారని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఆపరేషన్ థియేటర్‌లోనే ప్లాస్టిక్ సర్జరీ బృందం కూడా బాలిక పరిస్థితిని సమీక్షించిందని తెలిపారు. సర్జరీ అనంతరం బాలికను పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ)కు తరలించారని, ప్రస్తుతం బాలిక క్షేమంగా ఉందని వివరించారు. బాలికకు సాధ్యమైనంత ఉత్తమ వైద్య సంరక్షణ అందించేందుకు వైద్య బృందంతో నిరంతరం టచ్‌లో ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. రాప్తాడుకు చెందిన హేమంత్ అనే వ్యక్తి దాడిలో బాలిక తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ప్రభుత్వం బాలిక వైద్య ఖర్చులను పూర్తిగా భరిస్తూ, ఆమె ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోంది.

బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి హౌస్ అరెస్ట్.. శబరిని ఎందుకు వదిలేశారంటూ వైసీపీ ప్రశ్న

-మొదటిపేజీ తరువాయి

నంద్యాల జిల్లాలో రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది. పరిషత్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు తన సొంత గ్రామమైన పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రికి వెళ్లిన వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ పరిణామంపై వైసీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నందికొట్కూరు వైసీపీ కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. కేవలం ఓటు వేయడానికి వెళ్లిన తమ నాయకుడిని హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన మండిపడ్డారు. కూటమి నాయకులు యథేచ్ఛగా రిగ్గింగ్ చేసుకోవాలనే దురుద్దేశంతోనే ప్రతి మండలంలో 5 నుంచి 10 మంది వైసీపీ ముఖ్య నాయకులను అరెస్ట్ చేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను తక్షణమే విడుదల చేసి, వారి గ్రామాలకు పంపకపోతే జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని సుధీర్ హెచ్చరించారు. ముచ్చుమర్రిలో సిద్ధార్థ్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు, అక్కడే ఉన్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిని ఎందుకు వదిలేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ అప్రజాస్వామిక చర్యలకు కూటమి ప్రభుత్వం వడ్డీతో మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

ఫలితాలు తేడాగా వస్తాయని చంద్రబాబుకు భయం పట్టుకుంది: వల్లభనేని వంశీ

-స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రిగ్గింగ్‌కు పాల్పడుతోందన్న వంశీ
-ఓటమి భయంతోనే చంద్రబాబు అక్రమాలకు దిగుతున్నారని ఆరోపణ
-అధికారం శాశ్వతం కాదని, ప్రజలు సరైన తీర్పు ఇస్తారని వ్యాఖ్య

రాష్ట్రంలోని అధికార కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పరిషత్ ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే ప్రభుత్వం అక్రమాలకు, రిగ్గింగ్‌కు పాల్పడుతోందని ఆరోపించారు. గన్నవరం జడ్పీ హైస్కూల్‌లో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం వంశీ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. “ప్రభుత్వంపై ప్రజలు కోపంగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫలితాలు తేడాగా వస్తాయనే భయం చంద్రబాబుకు పట్టుకుంది. అందుకే నామినేషన్లు వేయనివ్వలేదు. వేసినవి రిజెక్ట్ చేశారు. బూత్ ఏజెంట్లను బయటకు పంపి రిగ్గింగ్ చేసుకుంటున్నారు” అని వంశీ ఆరోపించారు. 2024 ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి కూటమి అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు. “సంపద సృష్టిస్తాం, అందరికీ పంచుతాం అని హామీలు ఇచ్చారు. 30 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదు” అని వంశీ అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఎవరైనా ఐదేళ్ల పాటు కేవలం టెంపరరీ కస్టోడియన్ మాత్రమేనని వ్యాఖ్యానించారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఎక్కువ కాలం ఆపలేరని, ప్రజలు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు.



జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి..

-ఓటమి భయంతోనే వైసీపీ అరాచకాలు: పల్లా
-జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో వైసీపీ హింసకు పాల్పడుతోందన్న పల్లా
-ఓటమి భయంతోనే ఓటర్లను భయపెట్టి గెలవాలని చూస్తున్నారని విమర్శలు
-పులివెందుల, కడప గొడవలకు జగన్ కారణమని ఆరోపణ
-అర్బన్ ఎన్నికల ఫలితాలే వైసీపీ భయానికి నిదర్శనమని వ్యాఖ్యలు
-ప్రజాస్వామ్య విలువలను కాపాడతామన్న టీడీపీ ఏపీ చీఫ్

రాష్ట్రంలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే వైసీపీ అరాచకాలకు, హింసకు పాల్పడుతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ఆరోపించారు. గొడ్డలి పార్టీ అబద్దాలు, దౌర్జన్యాలతో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి గెలవాలని చూస్తోందని ఆయన విమర్శించారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూటమికి సుమారు 95 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని పల్లా శ్రీనివాసరావు గుర్తుచేశారు. అదే ఫలితం ఈ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతుందనే భయంతోనే జగన్ హింసాత్మక మార్గాలను ఎంచుకున్నారని ఆయన దుయ్యబట్టారు. “పులివెందులలోని ఎర్రిపల్లిలో బాంబు దాడులతో ఓటర్లను భయపెట్టే ప్రయత్నాలు చేయడమే ఇందుకు నిదర్శనం. రాష్ట్రవ్యాప్తంగా ఓటింగ్ శాతం ప్రశాంతంగా నమోదవుతుంటే, కడపలో తక్కువగా ఉండటానికి వైసీపీ కుట్రలే కారణం” అని ఆయన స్పష్టం చేశారు. కడప ఎంపీ అవినాశ్ రెడ్డి, జగన్ కుటుంబ సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ బూత్‌లలోకి ప్రవేశిస్తూ ఎన్నికల ప్రక్రియను అవహాస్యం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని పలుచోట్ల వైసీపీ అరాచకాలకు పాల్పడుతోందని వల్లా ఉదాహరణలతో వివరించారు. కుప్పంలో బయటి ప్రాంతాల నుంచి రౌడీలను తీసుకొచ్చి దొంగ ఓట్లు వేయించే ప్రయత్నం చేస్తున్నారని, తిరుపతిలో గతంలో మాదిరిగానే ఆధార్ కార్డులు మార్చి నకిలీ ఓటర్లతో ఓట్లు వేయిస్తున్నారని ఆరోపించారు. రామచంద్రపురంలో ఓటర్లకు డబ్బు పంచి బలవంతం చేయడం, జమ్మలమడుగులో మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి కుమారుడి దౌర్జన్యం, రైల్వే కోడూరు, అనంతపురంలో పెట్రోల్ బాంబుల దాడులు వంటి సంఘటనలు వైసీపీ అరాచక విధానాన్ని తెలియజేస్తున్నాయని అన్నారు. “రాష్ట్రమంతా ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతుంటే పులివెందుల వంటి ప్రాంతాల్లోనే గొడవలు ఎందుకు జరుగుతున్నాయో ప్రజలు ఆలోచించాలి. ఇది రాజకీయమా లేక రౌడీజమా?” అని వల్లా శ్రీనివాసరావు నిలదీశారు. పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి వస్తుంటే పెట్రోల్ బాంబులు వేయడం, బూత్ క్యాప్చరింగ్ వంటి దుర్మార్గపు చర్యలకు వైసీపీ పాల్పడుతోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు స్వేచ్ఛగా బయటకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని వల్లా తెలిపారు. జగన్ ఇప్పటికైనా దుష్ప్రచారాలు, హింసా రాజకీయాలు మానుకుని ప్రజా తీర్పును గౌరవించాలని హితవు పలికారు. విద్వేషం, హింస ద్వారా గెలవాలనుకుంటే రాయలసీమ ప్రజలతో సహా రాష్ట్ర ప్రజానీకం ఎవరూ సహించరని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.



కల్యాణదుర్గం ఎమ్మెల్యేపై దాడికి వైసీపీ యత్నం.. గన్‌మన్‌కు గాయాలు

-అనంతపురం జిల్లా పరిషత్ ఎన్నికల్లో తీవ్ర ఉద్రిక్తత
-ఓటేయకుండా అడ్డుకుంటున్నారని సురేంద్రకు మహిళల ఫిర్యాదు
-ఎమ్మెల్యే రాకను గమనించి దాడికి యత్నించిన వైసీపీ శ్రేణులు

పరిషత్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రపై వైసీపీ శ్రేణులు దాడికి యత్నించాయి. ఈ క్రమంలో అడ్డుకున్న ఆయన గన్‌మన్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటనతో కుందుర్పి మండలం బెస్తరపల్లి పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే... బెస్తరపల్లి పోలింగ్ కేంద్రం వద్ద వైసీపీ నేతలు తమను ఓటు వేయనీయకుండా బెదిరిస్తున్నారని 'పాదుపు లక్ష్మి' బృందానికి చెందిన మహిళలు ఎమ్మెల్యే సురేంద్రకు ఫోన్ చేశారు. దీంతో వారికి ధైర్యం చెప్పేందుకు ఎమ్మెల్యే స్వయంగా పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే రాకను గమనించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ఆయనపై దాడికి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన ఎమ్మెల్యే గన్‌మన్ వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో గన్‌మన్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో పోలింగ్ కేంద్రం వద్ద ఒక్కసారిగా గందరగోళం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.



ఇవి ఎలక్షన్స్ కాదు కేవలం సెలక్షన్స్ మాత్రమే

-పోలింగ్ ఏజెంట్లను అనుమతించకపోవడంపై ఎంపీ అవినాష్ రెడ్డి ఫైర్

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 5

పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్నవి ఎలక్షన్స్ కావని కేవలం సెలక్షన్స్ మాత్రమేనని, వైయస్సార్సీపి ఏజెంట్లను పోలింగ్ బూత్ లోకి అనుమతించకపోవడం పట్ల జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పోలీసుల తీరుపై మండిపడ్డారు. గురువారం కొనసాగినటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామాలలో జరుగుతున్న పోలింగ్ సందర్భంగా వైఎస్ఆర్సిపి ఏజెంట్లను పోలింగ్ బూత్లలోకి అనుమతించకపోవడం పట్ల అవినాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు వాటిలో భాగంగానే పార్నపల్లెలో పోలింగ్ బూతు లోకి ఏజెంట్లను పోనివ్వకుండా కర్రలతో టిడిపి నేతలు అడ్డుకుంటున్నారన్న సమాచారం మేరకు పార్నపల్లెకు బయలుదేరిన ఎంపీ అవినాష్ రెడ్డికి దారి మధ్యలో పులివెందుల డిఎస్పి మురళి నాయక్ మరియు రూరల్ సీఐ శాంతి లాల్ పోలీసులతో నిర్బంధించే ప్రయత్నం చేస్తూ మీరు పార్నపల్లె ఓటర్ కాదు, మీకు పులివెందులలో ఓటు హక్కు కలదని ఈ ప్రాంతానికి రావలసిన అవసరం లేదంటూ అడ్డగించే ప్రయత్నం కొనసాగగా ఇదే ఊర్లో ఉంటున్న బీటెక్ రవి, అలాగే ప్రభాకర్ రెడ్డి, ఏ మండలాల ఓటర్లు అని అవినాష్ రెడ్డి ప్రశ్నించారు ఏజెంట్లను లోపలికి పోనివ్వకుండా ఎన్నికలు జరగడం ఒక ఎన్నికలేనా, ఇవి ఎలక్షన్స్ ఆ లేక సెలక్షన్స్ ఆ మీరే ఆలోచించాలని, మా ఏజెంట్లను లోపలికి పంపించే వరకు



నేను ఇక్కడ నుంచి వెళ్ళనంటూ ఉద్రిక్తత వాతావరణం కొనసాగింది.

గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

-పి.సి. డ పి.ఎన్.డి.టి. చట్టం అమలుపై అడ్వైజరీ కమిటీ సమావేశం

పులివెందుల,కదిలించే వార్త నవంబర్ 5:

ఆడపిల్లల హక్కులను పరిరక్షిస్తూ, లింగ వివక్షను నిర్మూలించేందుకు పి.సి. డ పి.ఎన్.డి.టి. చట్టాన్ని వకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్. ఖాజా మొనుద్దీన్ సూచించారు. గురువారం పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆయన ఆధ్వర్యంలో సబ్ డిస్ట్రిక్ట్ స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, లింగ ఎంపికకు ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, స్కానింగ్ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రికార్డుల నిర్వహణ, తనిఖీలు, చట్ట ఉల్లంఘనల నివారణపై చర్చించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీకాంత మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల వివక్షను తొలగించి, వారికి సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు. ఆర్.ఎం.ఓ. డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు చట్ట నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం పి.సి. డ పి.ఎన్.డి.టి. చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలని, ప్రభుత్వ శాఖలు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి బాలికల హక్కులను



పరిరక్షించాలని పేర్కొన్నారు

కొమ్మనూతల పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత

-పోలీసుల చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఓటర్లు

పులివెందుల రురల్ కదిలించే వార్త నవంబర్5

గురువారం కొనసాగిన జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ సందర్భంగా కొమ్మనూతల పోలింగ్ కేంద్రం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లను పోలీసులు లోపలికి అనుమతించకపోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ బూత్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన ఏజెంట్లను పోలీసులు అడ్డుకుంటూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని స్థానిక మహిళలు, గ్రామస్తులు పోలింగ్ కేంద్రం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ సమాన హక్కులు కల్పించాలని, ఏజెంట్లను లోపలికి అనుమతించాలని వారు డిమాండ్ చేశారు, అదేవిధంగా పులివెందుల మండల పరిధిలోని కొత్త పల్లె గ్రామం మోటునూతలవల్లె లో ఇళ్లలోకి వచ్చి టీడీపీ గుండాలు దాడి చేస్తున్నప్పటికీ పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని, పోలీసులు కూడా ఓటు వెయ్యడానికి వస్తున్న వారిని అడ్డుకోవడమే కాకుండా ఓటర్లపై లాఠీ ఛార్జ్ చేస్తూ అధికార ప్రభుత్వానికి సహకరించే ప్రయత్నం చేశారని ఓటర్లు మండిపడ్డారు.





వేములలో రీపోలింగ్ జరపాలి

-ఆర్ ఓ కి వైఎస్ఆర్సిపి ఏజెంట్ అభ్యర్థులు వినతి

వేముల కదిలించే వార్త నవంబర్ 5

వేముల మండలం వేముల లోని ఆరు బూత్ లలో రీపోలింగ్ జరపాలని ఆర్ ఓ కి వైఎస్ఆర్సిపి ఏజెంట్ అభ్యర్థులు వినతి పత్రాన్ని సమర్పించారు. వేముల మండలం లోని స్థానిక వేముల లో జడ్పీటీసీ ఎన్నికల్లో వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం 6 బూత్ లల్లో(16,17,18,19,20,21) నెంబర్లల్లో వైఎస్ఆర్సీపీ పార్టీ కి చెందిన ఏజెంట్లను అనుమతించకుండా రిగ్గింగ్ కీ పాల్పడ్డ టీడీపీ కుటమీ నాయకులు.కూటమి నాయకులు వైఎస్ఆర్సిపి ఏజెంట్లను పోలీసులను అడ్డుపెట్టుకొని పోలింగ్ బూత్ లోకి రాకుండా తమ పార్టీ అభ్యర్థులకు సంబంధించి



ఏజెంట్ లేకుండానే ఎన్నిక అధికారులు టిడిపి నాయకులు కుమ్మక్కై రిగ్గింగ్ కు పాల్పడ్డారని,ఉదయం నుంచి వైఎస్ఆర్సిపి కి సంబంధించిన ఓటర్లను మద్దతుదారులను ఓట్లు వేసేందుకు పోనీకుండా అడ్డుకున్నారని వారికి సంబంధించిన ఓటర్ స్లిప్పులు కూడా వారే లాగేసుకుని భయపెట్టి ఎన్నికల అధికారుల అండదండలతో రిగ్గింగ్ కు పాల్పడ్డారని ,ఈ విషయంపై ఆర్ ఓ శ్రీనివాసులు ను స్థానిక వేముల ఎంపిడిఓ కార్యాలయం వద్ద కలిసి వైఎస్ఆర్సిపి ఏజెంట్లను అడ్డుకోవడము, అలాగే ఓటర్లను భయభ్రాంతుల కు గురిచేసి రిగ్గింగ్ చేసుకోవడం విషయాలపై చర్చించి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ వినతివత్రం పై స్పందించిన ఆర్ ఓ శ్రీనివాసులు కలెక్టర్ తో మాట్లాడి ఎన్నికలు జరిగేదానికి చర్యలు తీసుకుంటాను అని అన్నారు.

సనాతన ధర్మ పరిరక్షణలో అర్చకులది కీలక పాత్ర అర్చకులు

ఆధ్యాత్మిక చైతన్యానికి వారధులు టీటీడీ జేఈవో డా. ఎ. శరత్

తిరుపతి కదిలించే వార్త 5 నవంబర్

తిరువతిలో శ్వేత భవనం సనాతన ధర్మ పరిరక్షణలో అర్చకులు కీలక పాత్ర పోషిస్తూ, భక్తికి -- సంప్రదాయానికి, దేవాలయానికి -- సమాజానికి మధ్య ఆధ్యాత్మిక వారధులుగా నిలుస్తున్నారని టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ పేర్కొన్నారు. టీటీడీ,హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 05 వరకు 15 రోజులపాటు నిర్వహించిన అర్చక శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం గురువారం తిరుపతిలోని శ్వేత భవన్‌లో గల వెంగమాంబ సమావేశ మందిరంలో జరిగింది.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, సమాజంలో అర్చకులకు విశిష్టమైన గౌరవప్రదమైన స్థానం ఉందన్నారు. అర్చకత్వం కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, తరతరాలకు ధర్మ సంప్రదాయాలను, ఆధ్యాత్మిక విలువలను అందించే పవిత్రమైన సేవ అని తెలిపారు. క్రమశిక్షణ, నిష్ఠ, భక్తి, సంప్రదాయాల పట్ల అవగాహనతో అర్చకులు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించాలని కోరారు. భగవంతుని సన్నిధిలో అన్ని వర్గాలకూ సమాన ప్రాధాన్యత ఉందని, అన్ని సామాజిక వర్గాల వారు అర్చకత్వాన్ని స్వీకరించి సనాతన ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావడం శుభపరిణామమని పేర్కొన్నారు. ప్రతి మనిషిని మరొకరితో పోలికలేని ప్రత్యేక వ్యక్తిత్వం, విభిన్న లక్షణాలతో సృష్టించడం దైవశక్తి గొప్పతనమని, ప్రతి ఒక్కరూ దైవానుగ్రహానికి అర్హులేనని, భగవంతుని కృపకు పాత్రులు కావాలంటే భక్తి, ధర్మాచరణ, సేవాభావంతో జీవించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో 5 వేల ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపట్టగా, ఇప్పటికే 2 వేల ఆలయాలకు అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. టీటీడీ అందిస్తున్న ఆర్థిక సహకారం, అర్చక శిక్షణ, ఆలయాల నిర్మాణం తదితర ధార్మిక కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సైతం భక్తిభావం, ఆధ్యాత్మిక చైతన్యం విస్తరిస్తున్నాయని వివరించారు. ఒక అర్చకుడు తయారైతే ఒక తరానికి ధర్మ సేవకుడు





అందించినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ మానవాళికి దైవత్వం, ధర్మం, సేవాభావం మార్గదర్శకాలని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి అర్చకత్వం స్వీకరించడం అభినందనీయం శ్రీకాకుళం జిల్లా వలాసకు చెందిన శ్రీ చంటి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి స్వగ్రామంలో ఆలయ నిర్మాణానికి కృషి చేస్తూ అర్చకత్వాన్ని స్వీకరించడం అభినందనీయమని జేఈవో ప్రశంసించారు. ఇలాంటి యువత మరింత మంది ముందుకొచ్చి అర్చకత్వాన్ని స్వీకరించడం ద్వారా సనాతన ధర్మ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. టీటీడీ అందిస్తున్న అర్చక శిక్షణను సద్వినియోగం చేసుకుని ధార్మిక సేవలకు అంకితం కావాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న అర్చకులకు పూజా సామగ్రి, ధార్మిక గ్రంథాల అందజేత అనంతరం 15 రోజుల అర్చక శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్చకులకు శ్రీ పద్మావతి అమ్మవారి చిత్రపటాలతో పాటు ఇత్తడి పళ్లెం, గంట, హారతి పాత్ర, పలక, రెండు రాగి గ్లాసులు, ఉద్ధరిణి, ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే సకల దేవతా కల్యాణ ప్రయోగం, టీటీడీ పంచాంగం, ఆలయ అర్చన -- ఆరాధన విధానం తదితర ధార్మిక గ్రంథాలను అందించి, అర్చక సేవలకు అవసరమైన ఆధ్యాత్మిక, పూజా సామగ్రిని అందించారు. అర్చక సంప్రదాయాలపై 15 రోజుల పాటు శిక్షణ అంతకుముందు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఏఈవో శ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర ఆదేశాలు, జేఈవోలు డా. ఎ. శరత్, శ్రీ ప్రభల గోపినాథ్ సూచనల మేరకు శ్వేత సహకారంతో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 05 వరకు 15 రోజులపాటు అర్చక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అర్చకులకు అవసరమైన ధార్మిక, సనాతన ధర్మ అంశాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ అధ్యక్షులు తాళ్లూరి విష్ణు, జోనల్ ఇన్‌చార్జి రెడ్డెప్ప రావు, శ్వేత డైరెక్టర్ డా. వేమా వేంకటరత్నం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ అదనపు కార్యదర్శి శ్రీమతి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

కమల్ అమృత్ వాణి-307



పరదోషం సభామధ్యే న ప్రకాశయేత్ కదా।
ఏకాంతే హితముక్త్వా గౌరవం పరిరక్షయేత్।।
తాత్పర్యం: ఇతరుల తప్పులను అందరి ముందు ప్రస్తావించడం మంచి సంస్కారం కాదు.ఒక వ్యక్తి చేసిన పొరపాటును బహిరంగంగా ఎత్తిచూపడం అతని ఆత్మగౌరవాన్ని దెబ్బతీయవచ్చు.తప్పును సరిదిద్దడం అవసరమే కానీ అందుకు సరైన పద్ధతిని అనుసరించాలి.వ్యక్తిగతంగా మాట్లాడి, సున్నితంగా విషయాన్ని వివరించడం ఉత్తమమైన మార్గం.విమర్శలో అవమానం కాకుండా మార్పుకు దోహదపడే మాటలు ఉండాలి.ఇతరుల గౌరవాన్ని కాపాడుతూ తప్పును తెలియజేయగలగడం గొప్ప వ్యక్తిత్వ లక్షణం.మన మాటలు ఎదుటివారిని కుంగదీయకుండా ఆలోచింపజేయాలి.సంబంధాలను దెబ్బతీయకుండా సమస్యను పరిష్కరించగలగడం నిజమైన విజ్ఞత.గౌరవాన్ని కాపాడే సవరణ వ్యక్తిలో మార్పును, సమాజంలో సౌహార్దాన్ని పెంపొందిస్తుంది.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్





వేముల కదిలించే వార్త నవంబర్ 5

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్ పోలింగ్ జరుగుతున్న వేముల మండల కేంద్రం జెడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్.పి వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. రెడ్డెప్ప, ఆర్కే వ్యాలీ సి.ఐ శంకర్ రెడ్డి, ఎస్.ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రతి ఒక్కరూ 'డ్రై డే' పాటిద్దాం

మన కుటుంబాన్ని, ఆరోగ్యంగా ఉంచుకుందాం.

-డెంగ్యూ మలేరియా బారిన పడకుండా కాపాడుకుందాం!

-సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య.

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 5

వర్షాకాలం, శీతాకాలంలో దోమల ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి "ఫ్రైడే – డ్రైడే" కార్యక్రమం చాలా ముఖ్యం.

-ఎందుకు చేయాలి?

దోమలు ఎక్కడో పుట్టవు; మన ఇంట్లో లేదా చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిలోనే గుడ్లు పెట్టి వేల సంఖ్యలో తయారవుతాయి. వారానికి ఒకసారైనా ఆ నీటిని తొలగిస్తే, దోమలు పుట్టకుండా వాటిని ముందే అరి కట్టవచ్చు. ?ఇళ్లలో అందరూ చేయాల్సిన పనులు నీటి కుండలు, కూలర్లు: ఇంట్లో వాడే కూలర్లు, కుండలు, పాత డబ్బాలు, ప్లాస్టిక్ కవర్లు, కొబ్బరి బోండాలు, పాత టైర్లలో వర్షపు నీరు లేదా వాడిన నీరు అస్సలు నిల్వ ఉండకుండా బోర్లించాలి లేదా పారబోయాలి. వాటర్ ట్యాంకులు: ఇంట్లోని నీటి ట్యాంకులు, డ్రమ్ములను వారానికి ఒకసారైనా పూర్తిగా ఖాళీ చేసి, కడిగి ఆరబెట్టాలి. ఫ్రిజ్ కింద ట్రే: ఫ్రిజ్ కింద ఉండే చిన్న ట్రేలో నీరు నిలబడుతుంది, దానిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. పరిసరాల శుభ్రత: మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, మన వీధిని, చుట్టువక్కల ప్రాంతాలను కూడా అలాగే శుభ్రంగా ఉంచుకోవాలి. "దోమల పుట్టకను అణచివేద్దాం... ప్రాణాంతక వ్యాధుల నుండి ప్రాణాలను కాపాడుకుందాం." ఈ శుక్రవారాన్ని ప్రతి ఒక్కరూ 'డ్రై డే' (నీరు నిల్వ ఉండని రోజు) గా పాటించి, మన కుటుంబాన్ని, ఆరోగ్యంగా ఉంచుకుందాం.---సిద్దయ్య సబ్ యూనిట్ అధికారి పులివెందుల



జడ్పీటీసీ ఎన్నికల్లో ఓటు
వేసేందుకు బారులు తీరిన ఓటర్లు





పులివెందుల కదిలించే వార్త నవంబర్ 5

పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామం నల్లగొండ వారి పల్లె గ్రామాలలో జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా స్వచ్ఛందంగా పోలింగ్‌లో పాల్గొంటూ ప్రజాస్వామ్య ప్రక్రియలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు, గ్రామంలో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనడంతో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది.

భక్తిశ్రద్ధలతో శిరిడి
సాయినాథునికి విశేష పూజలు

-ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త నవంబర్ 5



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాథునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

అభివృద్ధి, సంక్షేమానికే ప్రజల పట్టం

-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

-ఎస్సార్ పురం మండలంలో విస్తృతంగా పర్యటించిన పార్లమెంట్ సభ్యులు

-పోలింగ్ సరళిని పరిశీలించి, కూటమి అభ్యర్థుల విజయం పై ధీమా వ్యక్తం చేసిన ఎంపీ దగ్గుమళ్ళ



చిత్తూరు రూరల్ కదిలించే వార్త 5 నవంబర్

జీడీ నెల్లూరు నియోజకవర్గం, ఎస్సార్ పురం మండలంలో గురువారం జరిగిన ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ సరళిని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్వయంగా పరిశీలించారు. మండలంలోని నెలవాయి, మంగుంట, ముదిగుప్పం, సొక్కమడుగు, క్షీరసముద్రం, హరిమాకులవల్లి తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడి, పోలింగ్ జరుగుతున్న తీరును, స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ ఫథకాలకే ప్రజలు మరోసారి పట్టం కడతారనే ఆశాభావం వ్యక్తం చేశారు.చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కూటమి బలపరిచిన ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అత్యధిక స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఉత్సాహంగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనడం శుభపరిణామమని, స్థానిక సంస్థల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఎంపీ పునరుద్ఘాటించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే సహించేది లేదు: రీపోలింగ్ నిర్వహించాల్సిందే

-తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

- ఎమ్మెల్యే పులివర్తి నాని గారితో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన

తిరుపతి రూరల్ కదిలించే వార్త 5 నవంబర్





తిరుపతి రూరల్ మండలంలో ఎన్నికల వేళ జరిగిన అక్రమాలు, దౌర్జన్యాలు,రిగ్గింగ్ ఘటనలపై తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగుతున్న సమయంలో పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగించడం,భయాందోళనలు సృష్టించడం ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ అక్రమాలను నిరసిస్తూ తిరుపతి రూరల్ లో చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని చేపట్టిన ఆందోళనకు డా. డాలర్స్ దివాకర్ రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని తో కలిసి ఆయన రోడ్డుపై బైఠాయించి,వైనీపీ శ్రేణుల అరాచకాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. తిరుపతి రూరల్ లో జరిగిన రిగ్గింగ్ వల్ల ప్రజా తీర్పు తప్పుదోవ పట్టే ప్రమాదం ఉందని,కాబట్టి ఎన్నికల సంఘం వెంటనే స్పందించి, అక్కడ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి తక్షణమే రీపోలింగ్ నిర్వహించాలని అన్నారు.

తన సొంతూరు పెరుమాళ్ళపల్లిలో స్థానిక నాయకులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుపతి రూరల్ కదిలించే వార్త 5 నవంబర్



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తిరుపతి రూరల్ మండలంలోని తన సొంతూరు పెరుమాళ్ళపల్లి గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రానికి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన చేరుకున్నారు. గ్రామస్తులతో ఆప్యాయంగా వలకరిస్తూ, సాధారణ ఓటర్లతో పాటు క్యూలైన్‌లో నిల్చొని తన ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. పుట్టి పెరిగిన సొంత గ్రామమైన పెరుమాళ్ళపల్లిలో గ్రామస్తులు, ఆత్మీయుల మధ్య ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గారి వెంట పెరుమాళ్ళపల్లి మండల స్థాయి,గ్రామస్థాయి స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మంగళం క్వార్టర్స్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి తెదేపా రాష్ట్ర కార్యదర్శి అన్నా అనిత

తిరుపతి రూరల్ కదిలించే వార్త 05 నవంబర్





ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలోని మంగళం క్వార్టర్స్‌లో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సరళిని తుడా ఛైర్మన్ తిరుమల తిరువతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నా అనిత తో కలిసి పరిశీలించారు ఎన్నికల నేపథ్యంలో మంగళం క్వార్టర్స్‌లోని పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వీరు, అక్కడ ఓటింగ్ జరుగుతున్న తీరును, ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను స్వయంగా వర్యవేక్షించారు. ఉమ్మడి మంగళం పంచాయతీలో ఉదయం నుండే మహిళలు, యువత, వృద్ధులు ఎంతో ఉత్సాహంగా తరలివచ్చి ఓటు వేయడం సంతోషకరమని తెలిపారు.

ఆది నుండి అరాచకం, అలజడులు, అధికార దుర్వినియోగం

-పోలీసులు ఎన్నికల నిర్వహణలో విఫలం, ఎంపికలో సఫలం

-ఏజెంట్ పాత్రను దౌర్జన్యంగా బయట వ్యక్తులు చించి వేశారు

-ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 5

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి కూటమి ప్రభుత్వం మరియు పోలీసుల సహకారంతో అలజడులు, అరాచకత్వం మరియు అధికార దుర్వినియోగంతో ఎన్నికల నిర్వహణలో విఫలమై, అభ్యర్థి ఎన్నికలో సఫలం అయ్యారని, ఏజెంట్ ఫారాలను బూతు బయటే చించి వేస్తున్న సంఘటనలు చోటు చేసుకోవడం దారుణమని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం జగన్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా జడ్పిటిసి అభ్యర్థులు పెట్టిన వాటిలో రీపోలింగ్ జరిపించాలని ఆయన అన్నారు. బయట వ్యక్తులు వచ్చి యదేచ్ఛగా పోలీసులు ముందరే రీసైకిలింగ్ చేస్తున్నారన్నారు. అచ్చువెల్లి ఎర్రిపల్లి గ్రామాలలో మహిళలని చూడకుండా పోలీసులు ఇష్టానుసారంగా బూతులు మాట్లాడడం ఏంటని ఆయన అన్నారు. ఇలాంటి పోలీసు వ్యవస్థను ఎప్పుడు చూడలేదన్నారు. వేముల మండలం, లింగాల మండలం, పులివెందుల మండలం, పెద్ద పెద్ద బూతులలో రీపోలింగ్ జరిపించాలన్నారు. ఈ బూతులలో పూర్తిగా బయట వ్యక్తులతో సైక్లింగ్ పద్ధతిలో ఓట్లు వేయించడం జరిగిందన్నారు. గ్రామాలలో ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేయడానికి వస్తే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలను స్వచ్ఛందంగా ఓట్లు వేయకుండా మా ఓట్లు మేము వేసుకుంటామన్న కూడా పోలీసులు వారిని వెళ్లనివ్వకుండా చేయడం ధారణ మన్నారు. నామినేషన్లు వేసేప్పటినుండి ప్రతి ఒక్కటి కూటమి నాయకులు అడ్డుకోవడం జరుగుతుందన్నారు. నామినేషన్ వేసిన వారిని స్ట్రాటన్నింగ్ లో లో ఎత్తివేయడం జరిగిందన్నారు. ఇలా దౌర్జన్యాలు చేసుకుంటూ పోతే ఎంతకాలం సాగుతుందన్నారు. కూటమి నాయకులు బయట నుండి వచ్చిన వ్యక్తులపై నమ్మకం లేక ఓట్లు కూడా లోపలికి వెళ్ళినప్పుడు వాళ్ల వారే వేసుకుంటున్నారన్నారు. అంటే బయట వ్యక్తులు వారికి ఓటు వేస్తారు లేదో అన్నా అనుమానం వారికి ఉందన్నారు. తెలుగుదేశం మూకలు చేసిన దాడులలో మా వారికి చాలామందికి గాయాలు అయ్యాయి అన్నారు. ఒక పత్రిక విలేఖరి వార్తను కవర్ చేయడానికి వెళితే అతన్ని కూడా కొట్టడం జరిగిందన్నారు. మహిళల మెడలలోని గొలుసులు కూడా లాక్కునే పరిస్థితికి వచ్చారన్నారు. అక్రమ కేసులు పెట్టి మా నాయకులను కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. ముందు రోజు ఉదయం నుండే నాయకులను తీసుకువెళ్లి పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టుకున్న పరిస్థితి నెలకొంది అన్నారు. నేను అక్కడికి వెళ్లి పోలీసులు అడిగితే ఎలక్షన్లు అయిపోయినాక సాయంత్రం వదిలిపెడతామని చెప్పడం జరిగిందన్నారు. పార్నపల్లెలో ఏజెంట్లను వెళ్లనివ్వకుండా ఉంటే నేను అక్కడికి వెళ్లి పోలీసులు తో మాట్లాడితే మీరు వెళ్ళండి మేము పంపిస్తామని చెప్పి వారిని లోపలికి పంపించి గంటకే మళ్ల బయటికి పోలీసులు పంపించిన దుస్థితి నెలకొంది న్నారు. ఎక్కడ చూసినా కూటమి నాయకులు అరాచకాలు చేసి ఓట్లు వేసుకోవడం జరిగిందన్నారు.



పులివెందుల మండలానికి సంబంధం లేని వ్యక్తులు బూతులలోకి వెళ్లి ఓట్లు వేస్తూ ఉంటే పోలీసులు వారికి సహకరించి సినిమా చూస్తున్నారే తప్ప వారిని మందలించిన పాపాన పోలేదన్నారు. ఒరిజినల్ ఓటర్లు లోపలికి వెళ్తూ ఉంటే వారిని మాత్రం లోపలికి వెళ్ళనివ్వకుండా అడ్డుకోవడం జరిగిందన్నారు. వేములకు సంబంధించి అక్కడే ఉన్న జిల్లా ఎస్పీకి చరవాణి ద్వారా తెలిపితే మా ఎస్ఐకి చెప్పాము ఆయనతో మాట్లాడండి అని చెప్పడం జరిగిందన్నారు. ఇక్కడ జరిగిన అన్యాయాలను, దౌర్జన్యాలను స్టేట్ ఎలక్షన్ కమిషనర్ దృష్టికి వీటిని తీసుకువెళ్లడం జరిగిందన్నారు.

ప్రజాస్వామ్యం కోసం పోరాడితే అరెస్టులా..







-తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి , పులివర్తి నాని అరెస్ట్ చేసిన తిరుచానూరు పోలీసులు

-స్టేషన్‌కు తరలించి 41-ూ నోటీసులు ఇచ్చి విడుదల..

తిరుపతి రూరల్ కదిలించే వార్త 5 నవంబర్

తిరుపతి రూరల్ మండలం జరిగిన ఎన్నికల అక్రమాలు, రిగ్గింగ్ పై ప్రశ్నించినందుకు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ని, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ని తిరుచానూరు పోలీసులు అరెస్ట్ చేయడం స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వైఎస్ఆర్సీపీ సృష్టించిన అరాచకాలను నిరసిస్తూ, తక్షణమే రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పోలింగ్ కేంద్రం ఎదుట చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని తో కలిసి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న తిరుచానూరు పోలీసులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ని, పులివర్తి నాని ని బలవంతంగా అరెస్ట్ చేసి తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం పోలీసులు డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి 41-ూ సీఆర్పీసీ (జఖీూజ) నోటీసులు అందించి స్టేషన్ నుండి విడిచిపెట్టారు. పోలీస్ స్టేషన్ నుండి బయటకు వచ్చిన అనంతరం డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ:ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి రిగ్గింగ్ చేసిన వారిపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రోడ్డెక్కిన మమ్మల్ని అరెస్ట్ చేయడం దుర్మార్గమని,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును కాలరాస్తూ, బూత్‌లలోకి చొరబడి రిగ్గింగ్ చేసిన వదిలి,శాంతియుతంగా రోడ్డుపై బైఠాయించి న్యాయం చేయాలని కోరితే, మమ్మల్ని అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు.

గొడవలు సృష్టించేది వైకాపా నాయకులకు అలవాటు

-జెడ్పీటీసీ ఎన్నికలలో ఒక్క చిన్న అవాంఛనీయ సంఘటన జరగలేదు

-అవినాష్ రెడ్డి ఆరోపణలకు బీటెక్ రవి స్ట్రాంగ్ కౌంటర్!లి

-అవినాష్ రెడ్డి మీరు చేసిన దాడులు మరిచిపోయారా?

-టీడీపీపై నిందలా? --

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 5

పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికలు మొదలైనప్పటినుండి గొడవలు సృష్టిస్తున్నది వైకాపా నాయకులేనని, ఇటీవల ప్రతి చిన్న సంఘటనకు ప్రెస్‌మీట్లు పెట్టి టీడీపీపై రిగ్గింగ్, దౌర్జన్యాలు, పోలీసుల వేధింపులంటూ ఆరోపణలు చేయడం అవినాష్ రెడ్డికి అలవాటుగా మారిందని బీటెక్ రవి విమర్శించారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, లింగాల మండలంలో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో ఒక్క చిన్న అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా ప్రశాంతంగా, స్వేచ్ఛగా పోలింగ్ జరిగిందని స్పష్టం చేశారు. గతంలో జరిగిన నామినేషన్ సమయంలో తమపై జరిగిన దాడుల కారణంగా కేసులు ఎదుర్కొన్నవారు కూడా ఈసారి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు జరగాలని కోరుకున్నారని తెలిపారు. అయితే పులివెందుల మండలంలోని ఎర్రిపల్లె, వేముల ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, రాళ్ల దాడులు, రాకెట్ల ప్రయోగించడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి ఘటనలు జరిగాయని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు, విజువల్స్ తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ఒకవైపు టీడీపీపై రిగ్గింగ్ ఆరోపణలు చేస్తూ, మరోవైపు తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడులను పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాలను బట్టి ఒకసారి ఒకలా, మరోసారి మరోలా మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. ఎన్నికలు ముగిశాయి.. ఇకనైనా రాజకీయ ఆరోపణలు, ప్రెస్‌మీట్లకే పరిమితం



కాకుండా పులివెందుల అభివృద్ధిపై దృష్టి పెట్టండి. ప్రజల సమస్యలపై మాట్లాడండి నియోజకవర్గ అభివృద్ధికి మీ వంతు సహకారం అందించండి. ఇదే మీకు మా సూచన అని హితవు పలికారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల కట్టుదిట్టమైన నిఘా

- ఓల్డ్ మార్కెట్, ఎస్సీ కాలనీ, బాలుర ఉన్నత పాఠశాల, వివేకానంద డిగ్రీ కళాశాల ప్రాంతాల్లో బందోబస్తు తనిఖీ

వేంపల్లె నవంబర్ 5 (కదిలించే వార్త):

వేంపల్లి మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పట్టణంలోని వలు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.వేంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓల్డ్ మార్కెట్, ఎస్సీ కాలనీ, బాలుర ఉన్నత పాఠశాల, వివేకానంద డిగ్రీ కళాశాల తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిబ్బందికి





సూచించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు నిఘా కొనసాగిస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉన్నత విద్యలో ఏఐ విప్లవానికి 'నెక్స్ట్ 1.0' వేదిక







-గూగుల్ హైదరాబాద్ కార్యాలయంలో క్యాంప్ఎక్స్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక సదస్సు

-డిజిటల్ పరీక్షలు, బోధన, విద్యా వలిపాలనలో ఏఐ వినియోగంపై చర్చ

-భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు రావాలి: ప్రొ. బాలకిష్టారెడ్డి

-పలువురు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, విద్యారంగ ప్రముఖుల భాగస్వామ్యం

హైదరాబాద్, కదిలించే వార్త నవంబర్ 5:

ఉన్నత విద్యారంగంలో కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకోవడంతోపాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను ఆధునీకరించే దిశగా 'నెక్స్ట్ 1.0' సదస్సు కీలక వేదికగా నిలిచింది. క్యాంప్ఎక్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం కొండాపూర్‌లోని గూగుల్ హైదరాబాద్ కార్యాలయంలో ఈ సదస్సు నిర్వహించారు. 'నెక్స్ట్ జనరేషన్ అకడమిక్ ఎకోసిస్టమ్' ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన పలువురు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, విద్యావేత్తలు, ఉన్నత విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. క్యాంప్ఎక్స్ చీఫ్ బ్రాండ్ ఆఫీసర్ మనసా కృష్ణ స్వాగతం పలికారు. బోధన, పరీక్షల నిర్వహణ, జవాబు పత్రాల డిజిటల్ మూల్యాంకనం, విద్యా నాణ్యత ప్రమాణాలు, క్యాంపస్ నిర్వహణ వంటి విభిన్న రంగాల్లో ఏఐ వినియోగంపై సదస్సులో విస్తృతంగా చర్చించారు. 'న్యూ ఎడ్యుకేషన్ ఎక్స్‌పీరియన్స్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్' అనే వదాలకు సంక్షిప్త రూపమైన 'నెక్స్ట్' ద్వారా విద్యారంగంలో సరికొత్త సాంకేతిక పరిష్కారాలను పరిచయం చేయడంతోపాటు, వాటి ఆచరణాత్మక అమలుపై దృష్టి సారించారు.

-ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు

తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్టారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాబోయే 20--30 సంవత్సరాలు భారతదేశానికి అత్యంత కీలకమని, ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ సమాజ అవసరాలకు అనుగుణంగా దేశంలోని విద్యా వ్యవస్థతోపాటు కోర్సుల్లోనూ సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. 21వ శతాబ్దం జ్ఞాన విప్లవానికి నాంది పలుకుతోందని, సాంకేతిక పరిజ్ఞానం, విజ్ఞాన సంపద కలిగిన దేశాలే ప్రపంచాన్ని శాసిస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రపంచం సాంకేతికత ఆధారంగా వేగంగా మారుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో ప్రభుత్వాల విధానాలను సైతం సాంకేతిక పరిజ్ఞానం ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. దేశంలో విమానాశ్రయాలు, విమానయాన సంస్థలు పెరుగుతున్నప్పటికీ, విమానయాన నిర్వహణ కోర్సులను అందించే విద్యాసంస్థలు తక్కువగా ఉన్నాయని గుర్తుచేశారు. వరిశ్రమల అవసరాలకు తగిన మానవ వనరులను సిద్ధం చేయకపోతే ఆయా రంగాలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కృత్రిమ మేధ, విమానయానం, రక్షణ రంగాలకు సంబంధించిన నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. జీఏటీఎస్ వంటి అంతర్జాతీయ ఒప్పందాలకు అనుగుణంగా ఉన్నత విద్యా ప్రమాణాలను మెరుగుపరచుకోవాలని చెప్పారు. చట్టం, రాజ్యాంగంపై అవగాహన లేకపోవడం క్షమించరాని విషయమని, ప్రతి ఒక్కరూ వాటిపై కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని విలుపునిచ్చారు.

-పరీక్షల నిర్వహణలో ఏఐతో సరికొత్త మార్పులు

క్యాంప్ఎక్స్ సీటీఓ యల్లాప్రగడ శ్రీకాంత్ 'ఏఐ ఫార్వర్డ్ అకడమిక్స్' అంశంపై కీలక ప్రసంగం చేశారు. ఏఐ సాయంతో జవాబు పత్రాలను డిజిటల్ విధానంలో మూల్యాంకనం చేయడం, మార్కుల కేటాయింపు, ట్యాబ్లెట్ ఆధారిత పరీక్షల నిర్వహణ, ఏఐ కంటెంట్ స్టూడియో, బోధన--అభ్యసన నిర్వహణ వ్యవస్థల వనితీరును వివరించారు. అధ్యాపకులపై పనిభారాన్ని తగ్గిస్తూ, బోధన, పరీక్షల ప్రక్రియలను మరింత సులభతరం చేసేందుకు సాంకేతిక వరిజ్ఞానం ఏ విధంగా తోడ్పడుతుందో వివరించారు. క్యాంప్ఎక్స్ సీఈఓ యల్లాప్రగడ వెంకట్ మాట్లాడుతూ విద్యాసంస్థల డిజిటల్ అభివృద్ధిలో విద్యార్థులు, అధ్యాపకులు, పరిపాలనా విభాగాల అవసరాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల ప్రవేశాల నుంచి బోధన, పరీక్షలు, ఫలితాలు, వారి విద్యా ప్రగతి వరకు అన్ని ప్రక్రియలను ఒకే డిజిటల్ వ్యవస్థతో అనుసంధానిస్తే సమయం ఆదా కావడంతోపాటు సమాచార నిర్వహణ మరింత సమర్థంగా ఉంటుందని వివరించారు. వరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యాలను తీర్చిదిద్దడం, అధ్యాపకులకు నిరంతర సాంకేతిక శిక్షణ అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.

-చీఫ్ బిజినెస్ ఆఫీసర్ కేతన్ శ్రీసాయి కొండబత్తుల

మాట్లాడుతూ... విద్యాసంస్థలు, సాంకేతిక సంస్థల మధ్య భాగస్వామ్యం బలోపేతమైతే దేశంలో ఆధునిక విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు.

-విద్యారంగ ప్రముఖులతో కీలక చర్చలు

యల్లాప్రగడ వెంకట్ సమన్వయంతో నిర్వహించిన విద్యారంగ నాయకుల చర్చావేదికలో , జేఎన్‌టీయూ హైదరాబాద్ రెక్టార్ ప్రొఫెసర్ ఎ. దామోదరం, కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ జి. పార్థసారథి వర్మ, అనురాగ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ అర్చన మంత్రి, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యు. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఐఐఎల్ఎం విశ్వవిద్యాలయం--గురుగ్రామ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రవికుమార్ జైన్, పంజాబ్‌లోని లాఫ్రిమ్ టెక్ స్కిల్స్ విశ్వవిద్యాలయం సీఈఓ విమల్ మన్హోత్రా చర్చలో పాల్గొన్నారు. క్యాంప్ఎక్స్ ప్రొడక్ట్ హెడ్ డాక్టర్ బాల నాగేంద్ర ప్రసాద్ 'నెక్స్ట్ జనరేషన్ అక్రెడిటేషన్ మేనేజ్‌మెంట్' అంశంపై ప్రసంగించారు. విద్యాసంస్థలకు నాణ్యతా ప్రమాణాల గుర్తింపు ప్రక్రియలో అవసరమైన సమాచార నిర్వహణ, అంతర్గత నాణ్యత హామీ విభాగం (ఐక్యూఏసీ), జాతీయ విద్యా విధానం--2020 అమలులో సాంకేతికత పాత్రను వివరించారు. అన్ని విభాగాలకు ఒకే విశ్వసనీయ సమాచార వ్యవస్థను అందుబాటులో ఉంచడంతోపాటు, అధ్యాపకుల పర్యవేక్షణలో ఏఐ వినియోగం జరగాల్సిన ప్రాధాన్యతను వివరించారు. గూగుల్ దక్షిణ ప్రాంత ఎడ్‌టెక్, విద్యా విభాగాల రీజినల్ హెడ్ సిద్ధార్థ్ దల్వాడి, ఏఐ సేల్స్ స్పెషలిస్ట్ సూర్య నిగమ్ 'డీసీజీసీ 4.0 -- గూగుల్ క్లౌడ్‌పై డిజిటల్ క్యాంపస్' అంశంపై ప్రసంగించారు. క్లౌడ్ సాంకేతికత ఆధారంగా విద్యాసంస్థల డిజిటల్ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే విధానాలను వరిచయం చేశారు. క్యాంప్ఎక్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ కొండబత్తుల కేతన్ శ్రీసాయి 'ఏఐ ఆధారిత సమగ్ర క్యాంపస్ నిర్వహణ'పై మాట్లాడుతూ వివిధ విభాగాల కార్యకలాపాలను ఒకే వ్యవస్థతో అనుసంధానించడం ద్వారా పరిపాలనా సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని వివరించారు. క్యాంప్ఎక్స్ భాగస్వామ్య సంస్థ విన్నిపై సీఈఓ రవికిరణ్ పోతినేని తమ కమ్యూనికేషన్ ఇంటెలిజెన్స్ వేదికను వరిచయం చేశారు. ఓపెన్ ఫోరంలో విద్యాసంస్థల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు క్యాంప్ఎక్స్ నాయకత్వ బృందం సమాధానాలు ఇచ్చింది. అనంతరం 'దేశానికి అవసరమైన విద్యా మౌలిక వసతుల నిర్మాణం' అంశంపై యల్లాప్రగడ వెంకట్ ప్రత్యేక ప్రసంగం చేశారు. ఉన్నత విద్యాసంస్థలకు వరీక్షల నిర్వహణ, జవాబు పత్రాల డిజిటల్ మూల్యాంకనం, విద్యా వరిపాలనకు సంబంధించిన సాంకేతిక సేవలను క్యాంప్ఎక్స్ అందిస్తోంది. గూగుల్ క్లౌడ్ రిజిస్టర్డ్ భాగస్వామిగా కొనసాగుతున్న ఈ సంస్థ, ఏఐ ఆధారంగా విద్యాసంస్థల కార్యకలాపాలన్నింటినీ సమన్వయం చేసే సమగ్ర డిజిటల్ క్యాంపస్ వ్యవస్థల అభివృద్ధిపై దృష్టి సారిస్తోంది.

వేంపల్లెలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ

-ఎన్నికల ప్రశాంత నిర్వహణకు చర్యలు.. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వొద్దని హెచ్చరిక





వేంపల్లె నవంబర్ 5 (కదిలించే వార్త):

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో వేంపల్లి మండలంలోని వలు పోలింగ్ కేంద్రాలను స్థానిక సీఐ గురువారం పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం, జెడ్పీ హైస్కూల్, ఉర్దూ పాఠశాల తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకూడదని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నందిపల్లిలో నేడు త్రయోదశి ప్రదోష మహోత్సవం

-శ్రీ మహానందీశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు.. కుటుంబ సమేతంగా పాల్గొనాలని ఆలయ నిర్వాహకుల ఆహ్వానం

వేంపల్లె నవంబర్ 5 (కదిలించే వార్త):

వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని శ్రీ నందీశ్వరాలయంలో శుక్రవారం (నవంబర్ 6) త్రయోదశి ప్రదోష మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం 6:30 గంటలకు ఆలయ ప్రవేశ ద్వారం వద్ద కొలువై ఉన్న శ్రీ మహానందీశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహించనున్నాయి. అనంతరం విశేష పూజా కార్యక్రమాలు జరగనున్నాయి.ప్రదోష పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఈ ప్రత్యేక పూజల్లో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని ఆలయ నిర్వాహకులు కోరారు. అభిషేక సేవల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహం పొందాలని ఆహ్వానించారు.పూజా కార్యక్రమాలకు వచ్చే భక్తులు ఆవు పాలు, విడి పుష్పాలు, కొబ్బరికాయలు, యథాశక్తి ఇతర పూజా ద్రవ్యాలను తీసుకురావాలని సూచించారు.

పాత్రికేయునిపై టిడిపి శ్రేణుల దాడి

లింగాల కదిలించే వార్త నవంబర్ 5



గురువారం స్థానిక సంస్థల ఎన్నికల కవరేజ్ సందర్భంగా టిడిపి శ్రేణులు పాత్రికేయులపై దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. లింగాల మండలం ఇప్పట్ల పోలింగ్ కేంద్రం వద్ద సాక్షి విలేకరి పుల్లారెడ్డి పై టీడీపీ శ్రేణుల దాడిలో పుల్లారెడ్డి గాయపడడం జరిగింది, విషయం తెలుసుకున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పాత్రికేయుడు పుల్లారెడ్డిని పరామర్శించి అందించే ప్రయత్నం చేశారు. పాత్రికేయునిపై దాడి సంఘటన దురదృష్టకరమని ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి సంఘటనలకు అవకాశం లేదని దాడికి పాల్పడిన దుండగులను వెంటనే శిక్షించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

అనంతపురం మేయర్‌గా ఎన్నికైన రమేష్ గౌడ్ కు ఈడిగ కులస్తుల పెద్దల సన్మానం

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 05 :



అనంతపురం నగరపాలక సంస్థ మేయర్‌గా ఘనంగా ఎన్నికైన చిట్టూరు రమేష్ గౌడ్ ను ఈడిగ కులస్తుల పెద్దలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ, ఈశ్వరయ్య, శ్రీనివాస్ బాబు, సురేష్, రామ్ గౌడ్, మురళి, ముఖేష్, మధు తదితరులు మేయర్ రమేష్ గౌడుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ంఅనంతపురం ప్రజలు తమపై చూపిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన రమేష్ గౌడ్, నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రతిజ్ఞ చేశారు. ఈడిగ కులస్తుల పెద్దలు మేయర్‌గా ఎన్నికైన సందర్భంగా ఆయనకు ఆత్మీయ అభినందనలు తెలిపి, నగర అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని ఆశలు వ్యక్తం చేశారు. మేయర్ రమేష్ గౌడ్ ప్రజల సమస్యలపై దృష్టి సారించి, అనంతపురం నగర ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈడిగ కులస్తుల పెద్దల సన్మానం మేయర్‌కు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, నగర అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని వారు అభిప్రాయపడ్డారు.

జెఎన్టీయూ స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, నవంబర్ 05 :





జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ అనంతరం జెఎన్టీయూకు తరలించిన బ్యాలెట్ బాక్సులు అనంతపురం అర్బన్ డీఎస్పీ కరుణాకరరావుతో కలిసి స్ట్రాంగ్ రూంల భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ జిల్లాలోని 9 మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను జెఎన్టీయూ స్ట్రాంగ్ రూంకు తరలింపు స్ట్రాంగ్ రూంల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా దసీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ బ్యాలెట్ బాక్సుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సిబ్బందిని అప్రమత్తం చేసిన ఎస్పీ స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 5 నవంబర్

తిరుపతి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం బసవయ్యపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ



కార్యక్రమం లో తొట్టంబేడు తహసీల్దార్ భారతి, ఎన్నికల సిబ్బంది



తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల 'ఈగల్ ఐ' నిఘాలో ZPTC, MPTC పోలింగ్

-డ్రోన్లు, సీసీ కెమెరాలు, బాడీ వార్న్ కెమెరాలతో డేగకన్ను

-ప్రతీ ఘటనా రికార్డు... ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్పీ హెచ్చరిక

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, నవంబర్ 05 :

జిల్లాలో గురువారం జరగనున్నఫూజ, ఫూజ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పోలీసుల నిఘా నీడలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. పోలింగ్ కేంద్రాలు, వాటి పరిసర ప్రాంతాలపై అత్యాధునిక సాంకేతిక వరిజ్ఞానంతో నిరంతర పర్యవేక్షణ ఉంచనున్నారు.

- పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు... గగనతలంలో డ్రోన్లు

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా సమస్యాత్మక, సమస్యాత్మక రహిత ప్రాంతాలనే తేడా లేకుండా భారీగా బందోబస్తు మోహరించారు. డ్రోన్ కెమెరాలు : సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో అనుమానాస్పద కదలికలు, రౌడీ మూకల చొరబాటును పసిగట్టేందుకు డ్రోన్ కెమెరాలను రంగంలోకి దించారు. బాడీ వార్న్ కెమెరాలు : పోలింగ్ విధులు నిర్వహించే క్షేత్రస్థాయి పోలీసు అధికారులు 'బాడీ వార్న్' (ధరించే) కెమెరాలతో విధుల్లో ఉంటారు. అక్కడ



జరిగే ప్రతీ పరిణామాన్ని ఇవి నేరుగా రికార్డు చేస్తాయి. సీసీ కెమెరాల నిఘా : ప్రతీ పోలింగ్ కేంద్రం ప్రాంగణం, క్యూలైన్లు, పరిసర రహదారుల్లో సీసీ కెమెరాలను అమర్చి, కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించారు.

-రూల్ అతిక్రమిస్తే 'డిజిటల్ ఆధారాల'తో జైలుకే ...

న్నికల నియమావళిని ఉల్లంఘించినా, ఓటర్లను భయాందోళనకు గురిచేసినా, రీపోలింగ్ లేదా గొడవలకు యత్నించినా సహించేది లేదని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఫూా స్పష్టం చేశారు. "ప్రతీ ఘటనా సాంకేతిక పరికరాల్లో డిజిటల్ ఆధారాలతో సహా



రికార్డవుతుంది. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఈ ఆధారాల ఆధారంగా కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. ఏ చిన్న ఘటన జరిగినా తప్పించుకోలేరు" అని హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య బద్ధంగా పోలింగ్ సాగేందుకు పోలీసు శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

మేయర్ బీసీ రమేష్ గౌడ్ ను ఘనంగా పుష్పగుచ్ఛాలతో గజమాలలతో శాలువాలతో సత్కరించిన యువ నాయకులు







అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 05 :

బి.సి. ఉద్యమాలలో దశాబ్దాలుగా క్రియాశీలక పాత్ర పోషిస్తూ, మాకు అత్యంత ఆప్తులుగా, సీనియర్ నాయకులుగా, బహుజనుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న మా ఆత్మీయ నాయకులు బి.సి రమేష్ గౌడ్ అనంతపురం నూతన మేయర్‌గా ఎన్నికైన సందర్భంగా సగర పవన్ కుమార్ ఆధ్వర్యంలో భారత్ బహుజన ఫ్రంట్ తరపున మరియు ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ సగర యువసేన తరపున కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో భారత్ బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు =.ఖ ఓబులేసు, సగర యువసేన ప్రధాన కార్యదర్శి సూకమార్,ఉపాధ్యక్షులు తరుణ్, జయరాం, విశ్వనాధ్ కోశాధికారి శీనా, ప్రచార కార్యదర్శి సుధాకర్, ఆకాష్, రాజా నాయకులు శ్రీకాంత్,నరసింహ, సోమశేఖర్, రాము, నగేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రజంత ప్రజల రుణం తీర్చుకుంటా..!

-నగర అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తా
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..
-మేయర్ చిట్టూరు రమేష్ గౌడ్
-అనంత ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 05 :

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్‌గా తనను గెలిపించి, ప్రజాసేవకు మరో అవకాశం కల్పించిన నగర ప్రజలందరికీ నూతన మేయర్ చిట్టూరు సి.రమేష్ గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి, విజయాన్ని అందించిన ప్రతి ఒక్క ఓటరుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు తనకు అప్పగించిన ఈ బాధ్యతను ఎంతో గౌరవంగా స్వీకరిస్తున్నానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నగర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తన విజయానికి సహకరించిన నగరంలోని ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానన్నారు. ఎన్నికల సమయంలో తనకు అండగా నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు, వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా పార్టీ నాయకులు అందించిన సహకారం, కార్యకర్తలు చేసిన క్షేత్రస్థాయి ప్రచారం, అభిమానులు చూపిన ఆదరాభిమానాలు తన విజయానికి ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. ఈ విజయం తన వ్యక్తిగత విజయం మాత్రమే కాదని, అనంతపురం నగర ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి, పార్టీ శ్రేణుల సమష్టి కృషికి దక్కిన ఫలితమని అభివర్ణించారు. ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచిన వారితో పాటు ఓటు వేయని వారందరినీ సమానంగా గౌరవిస్తూ, నగరంలోని ప్రతి ప్రాంతాన్ని సమదృష్టితో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం నగరంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానన్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అంతర్గత రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, దోమల నివారణ, ప్రజారోగ్య పరిరక్షణ వంటి అంశాలపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అలాగే నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆహ్లాదకరమైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. యువతకు మెరుగైన అవకాశాలు, మహిళలకు సురక్షితమైన వాతావరణం, వృద్ధులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే దిశగా పని చేస్తానని వెల్లడించారు. నగరాభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ, వారి సూచనలు, సలహాలకు తగిన ప్రాధాన్యత ఇస్తానన్నారు. పదవి అనేది హోదా కోసం కాదని, ప్రజలకు సేవ చేసేందుకు లభించిన బాధ్యతగా భావిస్తున్నానని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటలను గుర్తుంచుకుని, సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందిస్తానన్నారు. నగరపాలక సంస్థ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతపురం నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ప్రజలు తనకు అందించిన ఆదరాభిమానాలను ఎప్పటికీ మరచిపోనని మేయర్ చిట్టూరు రమేష్ గౌడ్ అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని అభివృద్ధి పనుల రూపంలో నిలబెట్టుకుంటానని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ అనంతపురం నగర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మేయర్ చిట్టూరు రమేష్ గౌడ్ స్పష్టం చేశారు.



నగర అభివృద్ధి కోసం పాటుపడతా..

- ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. అయినా నిలబడ్డాం..
- అనంత నగర ప్రజలకు రుణపడి ఉంటా..
- నగర మేయర్ రమేష్ గౌడ్
- మా కల.. మా లక్ష్యం నెరవేరింది
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 05 :

అనంతపురం నగర అభివృద్ధికి పాటుపడతానని, కులమతాలను అన్ని కలుపుకుని అభివృద్ధి కోసం ముందుకు సాగుతామని అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం సీపీఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు నగర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా.. భయపడకుండా ఎదురు నిలబడి ఈరోజు మేయర్ గా నిలవడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీపీఐ నాయకులు అందరూ నా గెలుపుకి కృషి చేశారని, అందుకు వారికి తాను రుణపడి ఉంటానని తెలిపారు. అన్ని మతాలు, కులాలను ఏకం చేస్తూ అన్నదమ్ముల మాదిరిగా కలిసిమెలిసి ఉంటూ అనంతపురం నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు.

-మా లక్ష్యం.. మా కల నెరవేరింది - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని ఓడించేందుకు సీపీఐ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఎంతో కృషి చేశామని, బీజేపీ అభ్యర్థి ఓటమితో తమ లక్ష్యం.. మా కల నెరవేరిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పేర్కొన్నారు. ఓటర్లు కూటమి ప్రభుత్వానికి ఓటుతో తగిన బుద్ధి చెప్పారని అందుకు నగర ప్రజలకు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ మతోన్మాద వ్యక్తులను ఓడించేందుకు చేసిన కృషి ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అనంతపురం నగరానికి రమేష్ గౌడ్ లాంటి వ్యక్తి మేయర్ గా రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఆయనకు తోడుగా తామంతా ఎప్పుడు వెన్నంటి ఉంటామని తెలిపారు. బీజేపీ అనంతపురం నగరాన్ని తన గుప్పిట్లోకి తీసుకొని కులమతాలపై చిచ్చుపెట్టేందుకే ఎన్ని కుట్రలు చేశారని, అయినా నగర ప్రజలు బీజేపీ అభ్యర్థికి తగిన బుద్ధి చెప్పారని తెలియజేశారు. ఎన్నికల్లో వ్యక్తులను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా.. వాటిని తిరస్కరించి వైసీపీ గెలుపుకు పునాదులు వేశారని, అనంతపురం నగరంలో ఎన్నికల ప్రశాంతంగా జరగకూడదు అనే సదుద్దేశంతో బీజేపీ ఇతర ప్రాంతాల నుండి వ్యక్తులను తరలించి గొడవలు సృష్టించడం జరిగిందన్నారు. అనంతపురం నగర అభివృద్ధికి తాము ఎప్పుడు రమేష్ గౌడ్ కు అండగా ఉంటామని, కూటమి ప్రభుత్వంతో నిధులు రాబట్టేందుకు తాము పోరాడేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. మేయర్ గా రమేష్ ను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు

- సీపీఐ జిల్లా నాయకులు

అనంతపురం నగర స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ గౌడ్ ను మేయర్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు అనంతపురం నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో బీజేపీ అభ్యర్థి అజేష్ బాబు రాకూడదు అనే లక్ష్యంతోనే సీపీఐ నాయకులు అంతా కృషి చేశారన్నారు. బీజేపీ వ్యక్తులకు తాము వ్యతిరేకం కాదని.. బీజేపీ సిద్ధాంతాలకు వ్యతిరేకమని అందుకే బీజేపీ అభ్యర్థిని మేయర్ అభ్యర్థిగా ఓడించడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ కు ఓటు వేస్తే అనంతపురం నగరం అభివృద్ధి చెందదు అంటూ బెదిరింపు ధోరణి సరికాదన్నారు. నగర అభివృద్ధికి సీపీఐ



పార్టీ తరపున తాము రమేష్ గౌడ్ కు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శి రాజారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్, నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

8ఎంపీటీసీ స్థానాల్లోనూ మాదే విజయం.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

-గతంలో లాంటి దౌర్జన్యాలు లేవు.. భయపడకుండా ప్రజలు ఓట్లు వేశారు
-పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఎమ్మెల్యే

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 05 :

అనంతపురం నియోజకవర్గ పరిధిలోని 8 ఎంపీటీసీ స్థానాలను మేమే కైవసం చేసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. రూరల్ పరిధిలో ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా, ఉత్సాహంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన వెల్లడించారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి ఎమ్మెల్యే క్షేత్రస్థాయి పరిస్థితులను మినిట్ టు మినిట్ ఫాలో అప్ చేశారు. ఎనిమిది స్థానాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టి, పార్టీ శ్రేణులతో నిరంతరం టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ దిశానిర్దేశం చేశారు. ఎక్కడైనా ఓటింగ్ శాతం తక్కువగా నమోదైనట్లు సమాచారం వస్తే, వెంటనే అక్కడ ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రప్పించేలా తగిన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత పాలకుల హయాంలో జరిగినట్లుగా ఎలాంటి దౌర్జన్యాలు, బెదిరింపులు, అక్రమాలకు తావులేకుండా ఈసారి ఎన్నికలు పూర్తి పారదర్శకంగా జరిగాయన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారని, ప్రజలు కూడా ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటు ద్వారా తీర్పు ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గంలోని మొత్తం 11 ఎంపీటీసీ స్థానాల్లో ఇప్పటికే 3 స్థానాలు ఏకగ్రీవం కాగా, ప్రస్తుతం పోలింగ్ జరిగిన మిగిలిన 8 స్థానాల్లోనూ మా అభ్యర్థుల విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.






మేయర్ బీసీ రమేష్ గౌడ్ కు పలువురు శుభాకాంక్షల జాతర

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 05 :

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ రమేష్ గౌడ్ ని కలిసి హార్థిక శు భాకాంక్షలు తెలియజేసిన వైసీపీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు.





















































సంపాదకీయం

అదే పాత రక్షణ వ్యూహం!



మానవ విముక్తిని కోరుకునే ఏ సిద్ధాంతమైనా కాలక్రమేణా ఎదురయ్యే 'కొత్త ప్రశ్నలకు', చారిత్రక అనుభవాలకు సమాధానం చెప్పగలిగినప్పుడే నిలబడుతుంది. ఆంధ్రజ్యోతిలో 'వ్యవస్థలో మార్పు మనిషి పరివర్తనకు హామీ ఇవ్వదు' అనే నా వ్యాసానికి (10.09.2026) బదులుగా రంగనాయకమ్మ గారు 'పాత ప్రశ్నలకు కొత్త జవాబులు ఉండవు' అంటూ స్పందించారు (14.10.2026). ప్రశ్న--జవాబుల రూపంలో ఆమె చేసిన విశ్లేషణ సంప్రదాయ మార్క్సిజపు పాత రక్షణా కవచాన్ని మరోసారి ముందుకు తెచ్చింది. ఎదుటి విమర్శకుడు చైనా, యుగోస్లేవియా లేదా మిలోవాన్ జిలాస్ ప్రస్తావనలు తెస్తాడని ముందే ఊహించి తానే వాటిని ప్రస్తావించడం మనోవిజ్ఞాన శాస్త్రంలో చెప్పే 'టీకా వ్యూహం' (అఆశీఎబశ్రీఫ్అశీఅ ర్‌తీఫ్వస్త్రఎ) లాంటి తాత్విక విన్యాసం మాత్రమే! ఈ రక్షణాత్మక వ్యూహం సిద్ధాంతానికి తాత్కాలిక రక్షణ ఇస్తుందే తప్ప నిజమైన సామాజిక-- మానసిక విశ్లేషణకు దోహదపడదు. ఆధునిక జగత్తు సరికొత్త సామాజిక ప్రశ్నలను ముందుకు తెస్తున్నప్పుడు శతాబ్దాల నాటి ఆలోచనా సరళితో కేవలం ఆర్థిక క్షేత్రంలోనే మానవ చేతనను కుదించి చూడాలనుకోవడం శాస్త్రీయ ధోరణి కాదు. బాహ్య వ్యవస్థ మారగానే దానికి అనుగుణంగా మనుషుల ఆలోచనలు, ప్రవర్తన కూడా మారిపోతాయనుకోవడం ఒక ఆశావాద భ్రమ మాత్రమే! 1921లో సోవియట్ విప్లవ రచయితల సదస్సులో లెనిన్ తీవ్ర ఆవేదనతో "పాత సమాజం చనిపోయినప్పుడు దాన్ని పూడ్చడానికి శవం దొరకదు, అది మన మధ్య కుళ్లిపోతూ సమస్త వాతావరణాన్ని విషపూరితం చేస్తుంది", అని స్వయంగా ఒప్పుకున్నాడు. వ్యవస్థను మార్చే పోరాటంలో పాల్గొన్న మనుషులే పాత సమాజపు విషపూరిత మనస్తత్వాన్ని తమతో పాటు మోసుకొస్తారనడానికి ఇది ఒక ఆధారం. 1917 అక్టోబర్ విప్లవం ద్వారా సోవియట్ యూనియన్‌లో ఆస్తి హక్కులను రద్దుచేసి సోషలిస్టు వ్యవస్థను నెలకొల్పినప్పటికీ మనుషుల అంతరంగంలో ఉన్న ఆధిపత్యకాంక్ష మారలేదు. ఫలితంగానే 1936 నుంచి 1938 మధ్యకాలంలో స్టాలిన్ హయాంలో సొంత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేతల మధ్యే పరస్పర అణచివేత, విచారణల పేరుతో రక్తపాతంతో కూడిన మహాప్రక్షాళన (+తీవఫ్ జూబతీస్త్రవ) సాగింది. విముక్తి అంటే ఆధిపత్యం లేని స్థితి అని సైద్ధాంతికంగా తెలిసినంత మాత్రాన మనిషి తనలోని అధికార ప్రవృత్తిని తనంతట తానే నిగ్రహించుకుంటాడని సూత్రీకరించడం చారిత్రక వాస్తవాలను విస్మరించడమే. ప్రముఖ విప్లవ నాయకుడు ట్రాట్స్కీ తన 'ష్ట్రవ =వజశీశ్రీబ్అశీఅ దీవ్‌తీఖఎవఎ' (1936) గ్రంథంలో దీనిని శాస్త్రీయంగా విశ్లేషించారు. సమాజంలో కొరత ఉన్నప్పుడు వస్తువుల పంపిణీ కోసం ఒక 'క్యూ' ఏర్పడుతుందని, ఆ క్యూను క్రమబద్ధం చేయడానికి ఒక పోలీస్ అవసరం అవుతాడని, ఆ పోలీసే క్రమంగా సమస్త అధికారాలను ఆక్రమించుకుంటాడని ట్రాట్స్కీ నిరూపించారు. సిద్ధాంత పుస్తకాల్లో దోపిడీ లేని సమాజం గురించి ఎంత స్పష్టంగా రాసివున్నప్పటికీ చేతికి అధికారం రాగానే మానవ మనసులోని ఆధిపత్య కాంక్ష ఆ సిద్ధాంతాన్ని సైతం స్వార్థానికి వాడుకుంటుంది. అలాగే శ్రమ విభజనను మార్చడం లేదా ఆస్తి హక్కును రద్దు చేయడం ద్వారా మాత్రమే సమాజంలో ఆధిపత్య ధోరణి నశిస్తుందన్న భావన కూడా చారిత్రక వాస్తవాలకు దూరమే. సోవియట్ యూనియన్ నుంచి 1949 తర్వాత చైనా వరకు ఉత్పత్తి సాధనాలను ప్రభుత్వ ఆధీనంలోకి తెచ్చినప్పటికీ పాత యజమానుల స్థానంలో కమ్యూనిస్టు పార్టీ బ్యూరోక్రాట్లు 'నోమెన్ క్లెతురా' (బీశీఎవఅ ఛ్లశ్రీ్వబతీఖ) అనే నూతన పాలకవర్గంగా రూపాంతరం చెందారు. యుగోస్లేవియా విప్లవ నాయకుడు మిలోవాన్ జిలాస్ 'ది న్యూ క్లాస్' (1957) గ్రంథంలో చెప్పినట్లుగా రాజ్యంలో ఆస్తి హక్కులు లేకపోయినా అధికార పీఠంపై ఉన్న వ్యక్తులు పాత ఆస్తిపరుల కంటే ఎక్కువ ఆధిపత్యం చలాయించారు. కళ్ల ముందు ఇన్ని విఫల ప్రయోగాలు, చారిత్రక ఆధారాలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ చైనాలో 'సోషలిస్టు పునాదులే సరిగ్గా పడలేదు' అని విశ్లేషించడం బాధ్యతారాహిత్యం. అక్కడ సోషలిస్టు పునాది పడకుండా అడ్డుకున్నది వ్యవస్థను నడిపిన మనుషుల్లోని ఆధిపత్య ప్రవృత్తి కాకపోతే ఇంకేమిటో రంగనాయకమ్మ ఆలోచించాలి. వ్యవస్థలో మార్పు అనేది ఒక తలుపును మాత్రమే తెరుస్తుంది. కానీ ఆ తలుపు దాటి లోపలికి నడిచే మనిషి తనలోని ఆధిపత్య స్వభావాన్ని వదులుకోకపోతే ఆ కొత్త ఇంట్లో కూడా పాత కారాగారాన్నే పునర్నిర్మిస్తాడు. అంతరంగ పరివర్తన లేని ఏ వ్యవస్థ మార్పూ పరిపూర్ణ విముక్తికి హామీ ఇవ్వలేదన్నది ఊహాజనిత తత్వశాస్త్రం కాదు, శతాబ్ద కాలపు సోషలిస్టు ప్రయోగాల రక్తంతో చరిత్ర రాసిన పచ్చి నిజం.

రంగా సృజించిన 'హరిజన నాయకుడు'



గోగినేని రంగనాయకులు ఆచార్య ఎన్.జి.రంగాగా సుప్రసిద్ధులు. గుంటూరు జిల్లా నిడుబ్రోలు గ్రామంలో నవంబర్ 7న రైతు కుటుంబంలో జన్మించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్రంలో విద్యనభ్యసించారు. గాంధీజీ చంపారన్ రైతు ఉద్యమంతో ప్రభావితుడై ఉద్యమనేతగా ఎదిగారు. భారత రైతాంగ ఉద్యమ పితామహులలో ఒకరిగా ప్రసిద్ధి చెందారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన ఆచార్య రంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. ఖాదీ దుస్తులు ధరించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారు. ఆచార్య ఎన్.జి.రంగా సామాజిక సంస్కర్తగా రచనలు కూడా చేశారు. మహాత్ముడి స్ఫూర్తితో 'హరిజన నాయకుడు' నవలను రచించారు. ఆయన అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేశారు. హరిజనులను జాతీయోద్యమంలో భాగం చేయడం ద్వారా వారికి తగిన గౌరవం లభిస్తుందని భావించి, అందుకు తగిన ప్రయత్నం చేశారు. అప్పటికే తెలుగు సాహిత్యంలో మంగిపూడి వెంకటశర్మ 'నిషిద్ధ భారతం', ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు 'మాలపల్లి' పెద్ద సంచలనంగా మారాయి. ఈ నేపథ్యంలోనే రంగా రచించిన 'హరిజన నాయకుడు' హరిజనోద్ధరణ అంశంపై వచ్చిన నవల. రైతు గ్రంథమండలి వారు 1933లో నవలను తొలిసారి ముద్రించారు. ఈ నవలలో ఆనాటి సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల గురించి చర్చించారు. నవల ప్రధానంగా-- భారత స్వాతంత్ర్యం, అంటరానితనం నిర్మూలన, దేశ ప్రజల మధ్య సమభావన, స్వదేశీ వస్తు ప్రేమ, స్త్రీ జనోద్ధరణ వంటి అంశాలపై ప్రధాన దృష్టితో రాశారు. నవలలో బసవలింగయ్య పాత్ర నేటి కాలానికి ప్రాసంగికత కలిగినది. హరిజన నాయకుడైన బసవలింగయ్య పాత్ర ద్వారా హరిజనోద్ధరణ కార్యక్రమం సామరస్య సిద్ధాంతంపై జరిగినట్లు చిత్రించారు రచయిత. ఈ సైద్ధాంతికతను గాంధీజీ సిద్ధాంతాల నుంచి ఆచార్య రంగా గ్రహించారు. మరోవైపు రమణయ్య పాత్ర ద్వారా-- 'గాంధీ మహాత్ముని ధర్మసూత్రాల ప్రచారం ఎక్కువవుతున్న కొద్దీ యువకులు కూడా సాధువులు అవుతున్నారు. పూర్వాచార పరాయణులు కూడా ఉదారభావ సమన్వితులవుతున్నారు' అని చెబుతారు. గాంధీ ప్రభావంతో ఒక ఆదర్శ సామాజిక వ్యవస్థను చిత్రించారు ఆచార్య రంగా. గాంధీ హరిజనోద్ధరణ కార్యక్రమాన్ని గాంధీ మార్గంలోనే వివిధ పాత్రల ద్వారా చెప్పించారు. హిందూ సమాజాన్ని జాగృతం చేయడం ద్వారా సామాజిక మార్పులకు ప్రయత్నించడం, ప్రతి మనిషి పట్లా ప్రేమ, సహానుభూతి పెంపొందించడం, దళితులు తమంతట తాము ఒక ప్రయత్నంగా శుభ్రతను పాటించడం, ఆరోగ్యం, విద్య పట్ల జాగరూకతతో ఉండడం వంటి విషయాలను చర్చించారు. అగ్రవర్ణాల ద్వారా కూడా హరిజనులకు తోడ్పాటును అందించే విధంగా నవలను చిత్రీకరించారు. ఈ విధంగా మార్పు అనేది రెండు వైపుల నుంచి ఉండాలనే కోరిక ఆచార్య రంగా 'హరిజన నాయకుడు' నవలలో కనిపిస్తుంది. బసవలింగయ్య పాత్ర ద్వారా హరిజనులు తమ సమాజానికి తామే నాయకత్వం వహించి పిల్లల విద్య, మద్యపాన నిషేధం వంటి సామాజిక మార్పులకు ఎలాంటి కృషి చేయాలో చెప్పించారు. వాస్తవానికి సంఘ సంస్కరణ అనేది మన సంస్కరణతో ముడిపడి ఉన్నది. భారతదేశం స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా, ఆశించిన స్థాయిలో మత సంస్కరణలు అమలు కాలేదు. ఇంకా మూఢనమ్మకాలు, ప్రతి చెడు భావాన్ని విదేశీ పాలనకు అన్వయించడం ప్రబలంగానే ఉంది. ఇవే సంస్కరణలకు అడ్డుగా నిలుస్తున్నాయి. నేటికీ దళితులకు ఆలయ ప్రవేశం లేని గ్రామాలు దేశంలో చాలానే ఉన్నాయి. అస్పృశ్యత నివారణకు, కులవ్యవస్థలోని అంతరాలను రూపుమాపడానికి హిందూ మత పీఠాధిపతులు నడుం బిగించాలి. గ్రామగ్రామాన దేవాలయ ప్రవేశ ఉద్యమాలను ఆధ్యాత్మికవేత్తలు చేపట్టాలి. వీరు కేవలం ఉపదేశాలకు పరిమితం కాకుండా దేశానికి మచ్చగా ఉన్న ఈ దుర్మార్గ వ్యవస్థను పారద్రోలేందుకు తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలి. అప్పుడే మహాత్ముడు కలగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుంది. ఆచార్య రంగా వంటి నాయకుల రచనలకు సార్థకత చేకూరుతుంది. ఈ నవల పునర్ముద్రణ ద్వారా మరలా చరిత్రలో ఒక నాయకుడిని ముఖ్యంగా గుంటూరు వాసి అయిన ఎన్.జి.రంగాను మననం చేసుకోవచ్చు. అంతేగాక నాటి సామాజిక స్థితిగతులను, నేటి సామాజిక వాస్తవికతతో బేరీజు వేసుకొని పురోగతి మూల్యాంకనం చేసుకునేందుకు ఒక సదవకాశంగా భావిస్తున్నాను.

ప్రజాస్వామ్య స్వేచ్ఛల పునరుద్ధరణే ముఖ్యం







ఢిల్లీ రామ్‌లీలా మైదాన్‌లో ఆదివారం నాడు ప్రతిపక్ష ఇండియా కూటమి నిర్వహించిన 'ఓట్ బచావో, దేశ్ బచావో' ర్యాలీ విజయవంతమైంది. ఎన్ని లక్షల మంది ప్రజలు ఆ ర్యాలీకి హాజరయ్యారన్నది ఒక మొరటు చర్చ మాత్రమే. ఎందుకంటే ఆ ర్యాలీ, నిర్వాహకుల, పరిశీలకుల అంచనాలకు మించిన సత్ఫలితాలను సాధించింది. అదే సమయంలో నెల రోజులుగా ఓట్ చోరీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉధృత ఉద్యమంతో సంబంధమున్న ప్రతి ఒక్కరిపైన ఆ ర్యాలీ విజయం మరింత బృహత్తర బాధ్యతను మోపింది. ర్యాలీ జరగక ముందే భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)కు వ్యతిరేకంగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలే కాకుండా సమస్త ప్రతిపక్షాలూ సంఘటితమయ్యాయి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరిట ఈసీఐ పెద్ద ఎత్తున ఓట్లను తొలగిస్తున్నదనే విషయాన్ని ప్రతిపక్షాలన్నీ పూర్తిగా ఏకీభవిస్తున్నాయి. ర్యాలీకి దూరంగా ఉన్న ఆప్, డీఎంకే సైతం ఈసీఐ పాల్పడుతున్న ఓట్ చోరీని వ్యతిరేకిస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని తరచూ సమర్థిస్తున్న బిజూ జనతాదళ్, భారత రాష్ట్ర సమితి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొదలైనవి కూడా సర్‌ను వ్యతిరేకించాయి. ఇలా ఎన్నికల నిర్వహణ సంస్థపై సమస్త పార్లమెంటరీ ప్రతిపక్షాలూ అవిశ్వాసాన్ని వ్యక్తం చేయడం ఏ ప్రజాస్వామ్య సమాజంలోనూ మున్నెన్నడూ సంభవించలేదు. 'ఓట్ బచావో దేశ్ బచావో' ర్యాలీ, ఆ ర్యాలీ ముందు రోజు సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రజా అభిశంసన కార్యక్రమం... ప్రతిపక్షం నిర్వచనాన్ని విస్తరించాయి. సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న పౌర సమాజ సంస్థల, ఉద్యమాల ప్రతినిధులు చాలామంది శనివారంనాటి 'మాక్ పార్లమెంట్'లోను, ఆదివారం రామ్‌లీలా ర్యాలీలోను పాల్గొన్నారు. వీరిలో రైతు సంఘాల ప్రతినిధులతో పాటు అక్టోబర్ నిరసనల్లో పాల్గొన్న సమస్త యువజన సంఘాల ప్రతినిధులు కూడా ఉన్నారు. ఇండియా కూటమి ర్యాలీకి మద్దతునివ్వాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పిలుపునివ్వడం ఒక అసాధారణ విషయమే. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధ్రువ్ రాఠీ, రైతు నాయకుడు రాకేశ్ తికాయిత్ తదితరులు కూడా రామ్‌లీలా ర్యాలీకి పూర్తి మద్దతునిచ్చారు. సరే, సమస్య పరిష్కారమయ్యేంత వరకు నిరసనలు వెల్లువెత్తడం ఖాయం. భవిష్యత్తులో జరిగే నిరసనలన్నీ ఒకే ఛత్రఛాయన జరుగుతాయని ఆశించలేము. అయితే అక్టోబర్‌లో విభిన్న రీతుల్లో నిరసనలు తెలిపిన వారందరూ ఆదివారం నాటి ర్యాలీలో సమైక్యంగా వ్యవహరించారు. ప్రజలు ఏ విషయాన్నీ అంత తేలిగ్గా నమ్మరు కదా. ఓట్ చోరీ విషయమూ అంతే. వారికి నమ్మశక్యంగా లేని ఓట్ చోరీ అంశాన్ని తొట్టతొలుత ప్రజల ముందుకు తెచ్చిన రాహుల్‌గాంధీ ఆదివారం నాటి ర్యాలీతో విస్తృత ప్రతిపక్ష కూటమికి నైతిక నాయకుడుగా ఆవిర్భవించారు. ఓట్ చోరీ కథనానికి ప్రజామోదం లభించడంలో ఓట్ బచావో దేశ్ బచావో ర్యాలీ ఒక నిర్ణయాత్మక ప్రాముఖ్యం గల సంఘటన. సర్ విషయమై సీఈసీతో ఎన్నికల కమిషనర్ల విభేదాల గురించి ఒక జాతీయ దినపత్రికలో వెలువడిన పరిశోధనాత్మక కథనాలు ఓటర్ జాబితాల సవరణలో అవకతవకలు, భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి రాజ్యాంగ విరుద్ధ నిర్ణయాలు, చర్యలు ప్రజల దృష్టికి వచ్చాయి. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారమ్ 6, ఓటర్ జాబితాల నుంచి ఒకరి పేరును తొలగించాలని కోరడానికి ఉపయోగించే ఫారమ్ 7, ఓటర్ ఐడీలో వివిధ రకాల మార్పులు, చేర్పులు చేసేందుకు ఉపయోగపడే ఫారమ్ 8ని దుర్వినియోగపరిచిన తీరుతెన్నులు, జాబితాల నుంచి అసాధారణ రీతిలో పేర్లను తొలగించడం మొదలైనవన్నీ ప్రజలకు తెలిసివచ్చాయి. ఎన్నికల సంఘం ఆత్మరక్షణలో పడడం అనివార్యమయింది. సర్వోన్నత న్యాయస్థానం సైతం పలు ప్రశ్నలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇవన్నీ సామాన్య ప్రజలు అర్థం చేసుకోలేనంత సాంకేతికమైనవి. అయినప్పటికీ అక్టోబర్‌లో వెల్లువెత్తిన నిరసనలు, అంతిమంగా రామ్‌లీలా ర్యాలీ ప్రభావంతో ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చింది. ఎక్కడో ఏదో తేడా ఉందన్న సత్యాన్ని వారు పసిగట్టారు. సీఈసీకి వ్యతిరేకంగా ప్రజా అభిశంసన ఈ కథనాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లింది. గమనించాల్సిన విషయమేమిటంటే ఓట్ చోరీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించడం కోసమో లేక సర్ ప్రక్రియ పూర్తి ఉపసంహరణ కోసమో కాదు. గత పన్నెండేళ్లుగా కోల్పోయిన ప్రజాస్వామ్య ప్రదేశాన్ని తిరిగి దక్కించుకోవడం (రీ క్లైమింగ్ డెమొక్రటిక్ స్పేస్-- ప్రభుత్వ నిర్ణయాలతో కోల్పోయిన విలువలు, హక్కులు, స్వేచ్ఛలను ప్రజలు పోరాటాల ద్వారా తిరిగి సాధించుకోవడం) గురించి కూడా. సర్ వ్యతిరేక, సీఈసీ వ్యతిరేక ఉద్యమం ఇప్పుడు ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమంగా ప్రభవించేందుకు సంసిద్ధంగా ఉంది. ఈ కీలక తరుణంలో రెజిమ్ ఛేంజ్ (అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని లేదా పాలనా వ్యవస్థను పూర్తిగా మార్చడం)కు పిలుపునివ్వడం అభిలషణీయం కాదు. అది అనవసర గందరగోళాన్ని సృష్టిస్తుంది. అటువంటి ఆలోచన చేయకపోవడమే ఉత్తమం. సాధారణ ప్రజాస్వామిక మార్గమైన ఎన్నికల ద్వారా రెజిమ్ ఛేంజ్ సాధించాలని డిమాండ్ చేయడంలో తప్పులేదు; అటువంటి మార్పుకు ప్రయత్నించడం రాజ్యాంగ విరుద్ధం కానే కాదు. ఎన్నికల ద్వారా ప్రజాస్వామిక పరివర్తన అనే సాధారణ మార్గాన్ని ప్రజలు ఉపయోగించుకునేందుకు సదా అనుకూల పరిస్థితులను ఉంచే బాధ్యత ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు తదితర స్వతంత్ర రాజ్యాంగ సంస్థల పైన ఉంది. అది వాటి అనివార్య కర్తవ్యం. అయినా ప్రస్తుత దశలో అటువంటి ప్రజాస్వామిక సానుకూలత అనేది ప్రతిపక్షాల డిమాండ్‌గా మాత్రమే ఉంది. అది తప్పనిసరిగా సమస్త ప్రజల డిమాండ్‌గా ఉండనవసరం లేదు. ఈ వాస్తవాన్ని మనం గుర్తించాలి. ఒక ప్రజా ఉద్యమం విజయవంతమయ్యేందుకు ఉండవలసిన సానుకూలతలు ఏమిటి? ఆ ఉద్యమం సహజంగా ఆందోళనలు చేస్తున్నవారి భావోద్వేగాలకు అనుగుణంగా జరగాలి. మరీ ముఖ్యంగా అత్యధిక మద్దతు సమకూరే ఒక ఉమ్మడి లక్ష్యానికి ఉద్యమకారులు అందరూ నిబద్ధమై ఉండితీరాలి. ఇటువంటి సానుకూలతలతో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనే ఉద్యమం తప్పక విజయవంతమవుతుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా జరగాలని ప్రజలు ప్రగాఢంగా కోరుకుంటున్నారు. స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలకు పిలుపు అనేది విస్తృతమైనది. అది సీఈసీ రాజీనామాకు, ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం--2023 రద్దుకు, సర్ ప్రక్రియ ఉపసంహరణకు చేస్తున్న డిమాండ్లకు మాత్రమే పరిమితమైనది కాకుండా ఒక సువిశాల, సునిశ్చిత లక్ష్య సాధనకు సంకల్పించినది. అంతేకాదు, ఇది భావ వ్యక్తీకరణ, భిన్నాభిప్రాయ ప్రకటన, నిరసన తెలుపడం మొదలైన ప్రజాస్వామిక స్వేచ్ఛల పునరుద్ధరణను కూడా అనివార్యం చేస్తుంది. రాజ్యవ్యవస్థ యథేచ్ఛగా అణచివేత విధానాలు, జడిపించే ఎత్తుగడలను అనుసరిస్తున్న ప్రస్తుత సందర్భంలో ఆ ప్రజాస్వామిక స్వేచ్ఛల పునరుద్ధరణ ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీలు తదితర స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న సంస్థలతో పాటు మీడియా సైతం తటస్థంగా తమ విధ్యుక్త ధర్మాలను నిర్వహించాలనే డిమాండ్ కూడా ప్రజాస్వామ్య ఉద్యమంలో ఒక ముఖ్య భాగంగా ఉండాలి. ఇవన్నీ జరిగి తీరాలి. స్పష్టంగా చెప్పాలంటే శాంతియుత, ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధమైన మార్గాలు అన్నిటినీ వాటి నిజమైన స్ఫూర్తితో, సంపూర్ణంగా ఉపయోగించుకోవాలి. ఇటువంటి ప్రజాస్వామ్య పరిణతి సత్ఫలితాలనివ్వనప్పుడే రెజిమ్ ఛేంజ్‌కు పిలుపునివ్వాలి. ఈ దృష్ట్యా ఉత్తరప్రదేశ్ శాసనసభకు వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికలకు చాలా ప్రాధాన్యమున్నది. యూపీ అసెంబ్లీ ఎన్నికలు మన ప్రజాస్వామ్యానికి ఒక అగ్నిపరీక్ష లాంటివి. ప్రస్తుత పాలకుల ఆధ్వర్యంలో ఎన్నికలు కనీస స్థాయిలోనైనా స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా జరుగుతాయా అన్న విషయాన్ని యూపీ ఎన్నికలు నిర్ధారిస్తాయి. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రజాదరణకు మాత్రమే కాక, ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతకే అవి ఒక పరీక్ష కానున్నాయి. ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమానికి ఈ అంశమే ప్రధాన కేంద్రబిందువు కావాలి. జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకై జరుగుతున్న ఉద్యమం రెండోదశలోకి ప్రవేశించింది. ఇది ఇప్పుడు కొండమీద నుంచి అత్యంత వేగంగా దుముకుతున్న నదిలా కన్పించకపోవచ్చు. మైదాన ప్రాంతంలోకి ప్రవేశించిన నదీ ప్రవాహం విశాలంగా, నెమ్మదిగా సాగుతుంది. ఈ నదీ ప్రవాహంలానే ప్రస్తుత ఉద్యమ తీరు కూడా. స్వచ్ఛందంగా, ఏకకాలంలో జరిగిన నిరసనల ద్వారా వెలువడిన ఉత్సాహం, దేశవ్యాప్తంగా విస్తరించిన ఒక సమన్వయ ఉద్యమానికి దారితీస్తున్న తరుణంలో 'ఓట్ చోరీ' సందేశం ప్రజల ఆలోచనల్లోకి మరింత లోతుగా చొచ్చుకుపోయే అవకాశమున్నది. పాలకుల మొండివైఖరి, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను అడ్డుకోవడం అనేవి భారత ప్రజాస్వామ్యానికి అంతిమంగా ఒక వరమే కావచ్చు.

యూపీఐ చార్జీలు అవివేక నిర్ణయం!



ఎలక్ట్రానిక్ లావాదేవీలపై రుసుము (ఎండీఆర్) విధించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి, చట్ట సవరణ చేసింది. రూ. 2,000 లోపు యూపీఐ లావాదేవీలు ఉచితమేనని, అంతకంటే ఎక్కువ మొత్తం ఉన్న లావాదేవీలపై వ్యాపారుల నుంచి 0.25 నుంచి 0.5శాతం వరకు రుసుము ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. వ్యాపారుల అభ్యర్థన మేరకు దీని అమలును వాయిదా వేసినప్పటికీ, దీపావళి అనంతరం మరో నోటిఫికేషన్ ద్వారా రుసుము వసూళ్లను ఆరంభించబోతున్నది. ఈ లావాదేవీల నిర్వహణకు ప్రభుత్వానికి అయ్యే ఖర్చు కంటే సమాజానికి చేకూరే ఆర్థిక ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నందున, యూపీఐని పూర్తిగా ఉచితంగానే కొనసాగించాలి. యూపీఐ చెల్లింపు నిబంధనలలో ఈ మార్పునకు ప్రభుత్వం పేర్కొన్న కారణం-- దానికి అయ్యే ఖర్చులు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్), డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) గణాంకాల ప్రకారం భారతదేశ జీడీపీలో లాజిస్టిక్స్ ఖర్చు 2012--13లో 8.8 నుంచి 10శాతంగా ఉండగా, 2021--22 నాటికి అది 7.8 నుంచి 8.9శాతానికి తగ్గింది. నగదు రహిత లావాదేవీలు ఈ ఖర్చులను తగ్గించడంలో కీలకపాత్ర పోషించాయి. ఫాస్టాగ్ రాకతో టోల్ గేట్ల వద్ద గంటల తరబడి నిలిచిపోయే వాహనాల సమయం, ఇంధనం భారీగా ఆదా అయ్యింది. డ్రైవర్లకు దారి ఖర్చులు, ఇంధనం--మరమ్మతుల కోసం తక్షణమే యూపీఐ ద్వారా నగదు బదిలీ జరగడం వల్ల రవాణాలో నగదు దొంగతనాలు తగ్గాయి. ఈ--కామర్స్ రంగంలో క్యాష్ ఆన్ డెలివరీ వల్ల రిటర్న్ రేట్లు, నగదు ప్రాసెసింగ్ ఖర్చులు ఎక్కువగా ఉండేవి. యూపీఐ చెల్లింపులు ఈ సైకిల్‌ను సెకన్లలోకి మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే రియల్--టైమ్ డిజిటల్ లావాదేవీల పరిమాణంలో దాదాపు 49శాతం వాటా భారతదేశ యూపీఐదే. లావాదేవీలను వేగవంతం చేసి, వ్యయాలను తగ్గించడంలో ఉచిత యూపీఐ కీలకపాత్ర పోషించింది. జీరో చార్జీలు, క్యూఆర్ కోడ్ సౌలభ్యం వల్ల వీధి వ్యాపారుల నుంచి పెద్ద షోరూమ్‌ల వరకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలోకి వచ్చాయి. సాధారణ వినియోగదారులు నిత్యజీవితంలో చిల్లర సమస్యలు లేకుండా రూపాయి నుంచి వేల రూపాయల వరకు ఉచితంగా, నేరుగా బ్యాంకు ఖాతా నుంచి సురక్షితంగా చెల్లింపులు చేయగలుగుతున్నారు. బ్యాంకులు భౌతిక నగదు నిర్వహణ, ఏటీఎంలు, బ్రాంచ్ కౌంటర్లలో రద్దీ గణనీయంగా తగ్గింది. వీసా, మాస్టర్‌కార్డ్ లాంటి బహుళజాతి సంస్థల నెట్‌వర్క్‌ల ద్వారా జరిగే లావాదేవీలపై భారీ మొత్తంలో రాయల్టీ, ప్రాసెసింగ్ ఫీజులు విదేశాలకు తరలిపోయేవి. ఎన్‌పీసీఐ ప్రవేశపెట్టిన దేశీయ యూపీఐ, రూపే వ్యవస్థల వల్ల వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం దేశంలోనే నిలిచిపోయింది. యూపీఐపై చార్జీలు విధిస్తే విదేశీ కార్డు కంపెనీలకు మళ్లీ మార్కెట్‌లోకి ప్రవేశించే అవకాశం దొరుకుతుంది. ప్రస్తుతం జీరో--ఎండీఆర్ విధానం భారత డిజిటల్ సార్వభౌమాధికారానికి రక్షణ కవచంగా పనిచేస్తోంది. యూపీఐ వ్యవస్థ నిర్వహణ కోసం 2026--27 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం కేటాయించింది కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే. యూపీఐ వల్ల బ్యాంకుల నిర్వహణ ఖర్చులు తగ్గి, లాభాలు పెరిగాయి. ఒకవేళ ప్రజలు మళ్లీ నగదు వినియోగానికి మొగ్గు చూపితే, కరెన్సీ నోట్ల ముద్రణకు, పాడైన నోట్ల నిర్వహణ వ్యయాలు రిజర్వ్ బ్యాంకు భరించాల్సి వస్తుంది. దీనివల్ల ఆర్బీఐ లాభాలు తగ్గి, కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేసే వార్షిక డివిడెండ్ గణనీయంగా తగ్గుతుంది. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకే నేరుగా నష్టం వాటిల్లుతుంది. లావాదేవీల నిర్వహణ వ్యయం పెరిగితే చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారు. ఇది దేశంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' (సులభతర వాణిజ్యం) ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్న రవాణా, లాజిస్టిక్స్ నిర్వహణ వ్యయాలు తిరిగి పెరిగే ప్రమాదం ఉంది. తయారీ, విక్రయ వ్యయాలు స్వల్పంగా పెరిగినా, అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తుల ధరల పోటీతత్వానికి స్వల్పంగానైనా నష్టం వాటిల్లుతుంది. 2025--26లో కరెన్సీ నోట్ల ముద్రణకే ఆర్బీఐ రూ.4,875 కోట్లు వెచ్చించింది. డిజిటల్ చెల్లింపుల వల్ల నోట్ల ముద్రణ, రవాణా, భద్రత వ్యయాలు భారీగా ఆదా అవుతున్నాయి. వ్యాపారాలు వేగవంతం కావడం వల్ల పరోక్షంగా పన్నుల ఆదాయం పెరుగుతోంది. ప్రభుత్వ ఖజానా కోణంలో చూసినా యూపీఐపై రుసుములు విధించడం ఏ మాత్రం వివేకవంతమైన నిర్ణయం కాదు. భారత ఆర్థిక వ్యవస్థను క్రమంగా 'తక్కువ నగదు', తుదిగా 'నగదు రహిత' వ్యవస్థగా మార్చాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయానికి కూడా ఈ చర్య పూర్తిగా విరుద్ధం.

బిజినెస్

బ్లింకిట్ అంబులెన్స్ బుకింగ్‌లో కొత్త రూల్.. అత్యవసరం కాని ప్రయాణానికి రూ.2,500!

- బ్లింకిట్ అంబులెన్స్ సేవల్లో కొత్త ఛార్జీలు
- అత్యవసరం కాని ప్రయాణాలకు రూ.2,500 ఫీజు
- అత్యవసర వైద్య సేవలు ఎప్పటిలాగే ఉచితం
- రెండేళ్లలో 42 వేల కేసులకు సేవలు
- సాధారణ ప్రయాణాల వల్ల అంబులెన్స్‌ల కొరత



క్విక్ కామర్స్ సంస్థ బ్లింకిట్ తన అంబులెన్స్ సేవల్లో కీలక మార్పు చేసింది. అత్యవసర వైద్య పరిస్థితుల్లో రోగులను తరలించేందుకు అందించే అంబులెన్స్ సేవలు ఉచితంగానే కొనసాగుతాయని ప్రకటించింది. అయితే అత్యవసరం కాని ప్రయాణాలకు ఇకపై రూ.2,500 ఫ్లాట్ ఫీజు వసూలు చేయనుంది. అంబులెన్స్‌లు సాధారణ అవసరాలకు కాకుండా.. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి అందుబాటులో ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఎటర్నల్ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ గురువారం ఈ మార్పును ప్రకటించారు. డాక్టర్ సంప్రదింపులు, సాధారణ వైద్య పరీక్షలు, ఆసుపత్రికి వెళ్లడం, ఆసుపత్రి నుంచి ఇంటికి రావడం వంటి అత్యవసరం కాని అవసరాలకు కూడా అంబులెన్స్‌లను వినియోగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి ప్రయాణాలకు సాధారణ వాహనాలు లేదా ప్రైవేటు రవాణా సేవలను ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. గత రెండేళ్లలో బ్లింకిట్ అంబులెన్స్ సేవల ద్వారా మొత్తం 42 వేల కేసులకు స్పందించామని గోయల్ వెల్లడించారు. వీటిలో దాదాపు 20 వేల అత్యవసర కేసులు ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు ఏ ఒక్కరి నుంచీ ఎలాంటి ఛార్జీ వసూలు చేయలేదని, అత్యవసర సేవలను భవిష్యత్తులోనూ ఉచితంగానే కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అయితే, రోగులకు సంబంధించి అన్ని రకాల ప్రయాణాలకు ఉచిత సేవ అందుబాటులో ఉండటంతో సాధారణ అవసరాల కోసం అంబులెన్స్ బుకింగ్‌లు పెరుగుతున్నాయని సంస్థ గుర్తించింది. ఇలాంటి బుకింగ్‌ల వల్ల వైద్య సిబ్బంది, అత్యవసర పరికరాలతో సిద్ధంగా ఉండే అంబులెన్స్‌లు ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి అందుబాటులో లేకుండా పోతున్నాయని గోయల్ వివరించారు. కొత్త విధానం ప్రకారం అత్యవసర తరలింపులకు ఎలాంటి రుసుము ఉండదు. అత్యవసరం కాని ప్రయాణాలకు మాత్రం సేవ పూర్తయిన తర్వాత రూ.2,500 చెల్లించాలి. ప్రైవేటు అంబులెన్స్‌లు వసూలు చేసే ఛార్జీలకు దగ్గరగానే ఈ మొత్తాన్ని నిర్ణయించినట్లు గోయల్ తెలిపారు. ఈ రూపంలో వచ్చే ఆదాయాన్ని ఎటర్నల్ ఫౌండేషన్‌కు అందజేస్తామని, అంబులెన్స్ సేవల విస్తరణకు వినియోగిస్తామని చెప్పారు. పది నిమిషాల్లో అంబులెన్స్ అందించే సేవలు వేలాది ప్రాణాలను కాపాడగలవని, అందుకే వాటిని అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందని గోయల్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ పరిణామాలతో దూసుకెళ్లిన పసిడి.. ఒక్కరోజే రూ.5,000 పెరిగిన బంగారం

- హైదరాబాద్‌లో భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు
- 24 క్యారెట్ల పసిడి ధర రూ.1.49 లక్షలకు చేరిక
- అంతర్జాతీయ పరిణామాలతో పాటు పెరిగిన పండుగల డిమాండ్
- కిలో వెండి ధర కూడా రూ.9,000 పెరిగి రూ.2 లక్షలు దాటేంది



హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు గురువారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. పసిడి ధర 10 గ్రాములపై ఒక్కరోజే సుమారు రూ.5,000 పెరగగా, వెండి ధర కూడా భారీగా ఎగబాకింది. ఈ పెరుగుదలతో పండుగల సీజన్‌లో కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు షాక్ తగిలినట్టయింది. హైదరాబాద్ మార్కెట్‌లో గురువారం నాటి ట్రేడింగ్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1.49 లక్షల వద్ద పలకగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1.35 లక్షలకు చేరింది. అదేవిధంగా, వెండి ధర కిలోపై ఏకంగా రూ.9,000 పెరిగి రూ.2.04 లక్షల వద్ద ట్రేడ్ అయింది. ఈ ఆకస్మిక పెరుగుదలకు అంతర్జాతీయ పరిణామాలు, దేశీయ డిమాండ్ ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో డాలర్ బలహీనపడటం, సురక్షిత పెట్టుబడిగా బంగారం వైపు మదుపరులు మొగ్గుచూపడం ధరల పెరుగుదలకు దారితీసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచకపోవచ్చన్న అంచనాలు కూడా పసిడికి ఊతమిచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు ధర 100 డాలర్లకు పైగా పెరిగి 4,129 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. మరోవైపు, దేశీయంగా ధనత్రయోదశి, పండుగల సీజన్ సమీపిస్తుండటంతో బంగారం, వెండికి డిమాండ్ సహజంగానే పెరిగింది. హైదరాబాద్‌లోనే కాకుండా ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోనూ 24 క్యారెట్ల బంగారం ధర రూ.1.45 లక్షల నుంచి రూ.1.46 లక్షల మధ్య నమోదైంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కూడా బంగారం, వెండి ఫ్యూచర్లు 1.5 నుంచి 2 శాతం లాభపడ్డాయి. అయితే, మేకింగ్ ఛార్జీలు, వన్నులు కలిపిన తర్వాత ఆభరణాల దుకాణాల్లో తుది ధరలు మారే అవకాశం ఉంటుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

దలాల్ స్ట్రీట్‌కు దీపావళి కానుక.. అమెరికా ఫలితాలతో రూ. 7 లక్షల కోట్ల సంపద!


- అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలతో భారత మార్కెట్లకు భారీ ఊపు
- ఒక్కరోజే ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ. 7 లక్షల కోట్లు వృద్ధి
- కుప్పకూలిన ముడి చమురు ధరలు.. మార్కెట్లకు సానుకూలాంశం
- భారీగా పెట్టుబడులు పెడుతున్న విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు
- పండుగ సీజన్‌లో మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచిన అంతర్జాతీయ పరిణామాలు



అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలు భారత స్టాక్ మార్కెట్లకు భారీ దీపావళి కానుకను అందించాయి. గురువారం ట్రేడింగ్ ప్రారంభమైన కొన్ని గంటల్లోనే ఇన్వెస్టర్ల సంపద ఏకంగా రూ. 7 లక్షల కోట్లకు పైగా పెరిగింది. సానుకూల అంతర్జాతీయ పరిణామాలతో సెన్సెక్స్, నిఫ్టీ రికార్డు లాభాలతో దూసుకుపోయాయి. ఉదయం సెషన్లో సెన్సెక్స్ 1,300 పాయింట్లకు పైగా లాభపడి 78,735 స్థాయికి చేరుకోగా, నిఫ్టీ 24,350 మార్కును దాటింది. ఈ భారీ ర్యాలీకి ప్రధానంగా మూడు కారణాలు దోహదం చేశాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా 8 శాతానికి పైగా పడిపోయి బ్యారెల్‌కు 94 డాలర్ల వద్దకు చేరడం మార్కెట్లకు అతిపెద్ద సానుకూలాంశంగా మారింది. ముడి చమురు ధరలు తగ్గడం వల్ల భారత్‌కు దిగుమతుల భారం తగ్గి, ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుందని, తద్వారా కార్పొరేట్ లాభాలు పెరుగుతాయని ఇన్వెస్టర్లు అంచనా వేస్తున్నారు. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్ల విజయంతో వాషింగ్టన్‌లో అధికార సమతుల్యం ఏర్పడుతుందని, ఇది అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించవచ్చని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ఈ అంచనాలే ముడి చమురు ధరల పతనానికి కారణమయ్యాయి. దీనికి తోడు, గత కొన్ని నెలలుగా అమ్మకాల ఒత్తిడికి గురిచేసిన విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు(ఎఫ్ఐఐలు) మళ్లీ భారత మార్కెట్లపై విశ్వాసం ప్రదర్శించడం కూడా కలిసొచ్చింది. గత సెషన్‌లో రూ.7,000 కోట్లకు పైగా విలువైన ఈక్విటీలను కొనుగోలు చేసిన ఎఫ్ఐఐలు, నవంబర్ నెలలో ఇప్పటివరకు రూ.17,000 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టారు. అమెరికా ఎన్నికల ఫలితాలతో అక్కడి వాల్‌స్ట్రీట్ మార్కెట్లు కూడా లాభపడటం ప్రపంచవ్యాప్తంగా రిస్క్ సెంటిమెంట్‌ను బలపరిచింది. విశ్లేషకుల ప్రకారం, అమెరికాలో రాజకీయ ప్రతిష్టంభన ఏర్పడితే భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టి, వర్ధమాన మార్కెట్లకు ప్రయోజనం చేకూరుతుంది. అయితే, ఈ పరిణామాల పూర్తిస్థాయి ఆర్థిక ప్రభావం స్పష్టం కావడానికి మరికొంత సమయం పడుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

ఏపీ క్రికెట్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్.. భారత్-శ్రీలంక తొలి వన్డే ఢిల్లీ నుంచి విశాఖకు మార్పు

- భారత్-శ్రీలంక తొలి వన్డే వేదికలో మార్పు
- ఢిల్లీ నుంచి విశాఖపట్నానికి మ్యాచ్ తరలింపు
- డిసెంబర్ 13న యథాతథంగా మ్యాచ్ నిర్వహణ
- వాతావరణ పరిస్థితుల కారణంగా బీసీసీఐ నిర్ణయం
- శ్రీలంక పర్యటన పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసిన బీసీసీఐ




ఆంధ్రప్రదేశ్‌లోని క్రికెట్ ప్రేమికులకు ఇది శుభవార్త. భారత్, శ్రీలంక మధ్య జరగాల్సిన తొలి వన్డే మ్యాచ్ వేదికను ఢిల్లీ నుంచి విశాఖపట్నానికి మారుస్తున్నట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధికారికంగా ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 13న జరగాల్సిన ఈ మ్యాచ్ వేదికలో మాత్రమే మార్పు చేసినట్లు వెల్లడించింది. తేదీ యథాతథంగా ఉంటుందని స్పష్టం చేసింది. ఢిల్లీలో డిసెంబర్ నెలలో ఉండే ప్రతికూల వాతావరణ పరిస్థితులు, అలాగే స్టేడియంలో చేపట్టాల్సిన పునరుద్ధరణ పనులను దృష్టిలో ఉంచుకొని మ్యాచ్ వేదికను మార్చాలని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) బీసీసీఐకి విజ్ఞప్తి చేసింది. ఈ అభ్యర్థనను పరిశీలించిన బీసీసీఐ, తొలి వన్డేను విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియానికి తరలించాలని నిర్ణయించింది. దీంతో డిసెంబర్ 13న జరగనున్న తొలి వన్డేకు వైజాగ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ పర్యటనలో భాగంగా శ్రీలంక జట్టు భారత గడ్డపై మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో పాల్గొంటుంది. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేశారు. శ్రీలంక భారత పర్యటన 2026 - పూర్తి షెడ్యూల్ వన్డే సిరీస్ తొలి వన్డే: డిసెంబర్ 13, ఆదివారం (మధ్యాహ్నం 2:00) - విశాఖపట్నం రెండో వన్డే: డిసెంబర్ 16, బుధవారం (మధ్యాహ్నం 2:00) - బెంగళూరు మూడో వన్డే: డిసెంబర్ 19, శనివారం (మధ్యాహ్నం 2:00) - అహ్మదాబాద్ టీ20 సిరీస్ తొలి టీ20: డిసెంబర్ 22, మంగళవారం (రాత్రి 7:00) - రాజ్‌కోట్ రెండో టీ20: డిసెంబర్ 24, గురువారం (రాత్రి 7:00) - కటక్ మూడో టీ20: డిసెంబర్ 27, ఆదివారం (రాత్రి 7:00) - పు

స్పోర్ట్స్

ఐపీఎల్ ట్రేడింగ్: సీఎస్‌కే, ఎస్ఆర్‌హెచ్ మధ్య మెగా డీల్.. సగం ధరకే లివింగ్‌స్టోన్ చెన్నై గూటికి!

- ఐపీఎల్ 2027 ట్రేడింగ్ విండోలో భారీ డీల్
- చెన్నై జట్టులోకి ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్, జాక్ ఎడ్వర్డ్స్
- సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి ఖలీల్ అహ్మద్, నాథన్ ఎల్లిస్
- రూ.13 కోట్ల లివింగ్‌స్టోన్‌ను సగం ధరకే సొంతం చేసుకున్న సీఎస్‌కే
- పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసుకున్న హైదరాబాద్ ఫ్రాంచైజీ



ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ట్రేడింగ్ విండోలో ఒక భారీ ఒప్పందం కుదిరింది. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఫ్రాంచైజీల మధ్య పలువురు కీలక ఆటగాళ్లు చేతులు మారారు. ఈ మెగా ట్రేడ్‌లో భాగంగా, ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్, ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ చెన్నై జట్టులోకి రాగా, భారత లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ఖలీల్ అహ్మద్, ఆనీస్ పేసర్ నాథన్ ఎల్లిస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ గూటికి చేరారు. ఈ ఒప్పందంలో అత్యంత కీలకమైన అంశం లివింగ్‌స్టోన్ బదిలీ. గతంలో ఎస్ఆర్‌హెచ్ అతడిని రూ.13 కోట్లకు కొనుగోలు చేయగా, ఇప్పుడు చెన్నై సగాని కన్నా తక్కువ ధరకు, అంటే కేవలం రూ.6 కోట్లకు సొంతం చేసుకుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో లివింగ్‌స్టోన్ కేవలం రెండు మ్యాచ్‌లే ఆడి 15 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ఇక, గాయం కారణంగా గత సీజన్‌కు దూరమైన జాక్ ఎడ్వర్డ్స్‌ను సీఎస్‌కే అతని ప్రస్తుత ఫీజు రూ.3 కోట్లతో జట్టులోకి తీసుకుంది. ఈ ఇద్దరు ఓవర్సీస్ ఆల్‌రౌండర్ల చేరికతో చెన్నై జట్టు సమతూకం పెంచుకుంది. మరోవైపు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసుకుంది. గతంలో 2018 నుంచి 2021 వరకు ఎస్ఆర్‌హెచ్‌కే ప్రాతినిధ్యం వహించిన ఖలీల్ అహ్మద్, తన ప్రస్తుత ఫీజు రూ.4.8 కోట్లతో తిరిగి సొంత జట్టులోకి వచ్చాడు. ఐపీఎల్ 2025లో సీఎస్‌కే తరఫున 14 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసిన ఖలీల్, 2026లో గాయం కారణంగా ఐదు మ్యాచ్‌లకే పరిమితమయ్యాడు. డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా పేరున్న నాథన్ ఎల్లిస్ రూ.2 కోట్ల ఫీజుతో హైదరాబాద్ జట్టులోకి చేరాడు. అతను కూడా గత సీజన్‌లో గాయం కారణంగా ఆడలేదు. ప్రస్తుత ట్రేడింగ్ విండోలో ఇది మూడో పెద్ద డీల్. ఇప్పటికే లక్నో నుంచి రిషభ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ తిరిగి తీసుకోగా, కుల్దీప్ యాదవ్‌ను వదులుకుంది. అలాగే, ఢిల్లీ నుంచి టి. నటరాజన్ తిరిగి ఎస్ఆర్‌హెచ్‌లోకి రాగా, బదులుగా జీషాన్ అన్సారీ ఢిల్లీకి మారిన సంగతి తెలిసిందే.

టీ20 సిరీస్ విజయం తర్వాత.. ఆక్లాండ్ శరవణ భవన్‌లో సందడి చేసిన గంభీర్

- న్యూజిలాండ్‌పై టీ20 సిరీస్ గెలిచిన టీమిండియా
- శరవణ భవన్‌లో భోజనం చేసిన కోచ్ గంభీర్
- గంభీర్‌తో ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న రెస్టారెంట్ యాజమాన్యం
- గంభీర్‌కు ముందే అక్కడికి వెళ్లిన కుల్దీప్, వరుణ్ చక్రవర్తి
- చెన్నై కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన శరవణ భవన్



టీమిండియా న్యూజిలాండ్‌పై టీ20 సిరీస్‌ను 3-2 తేడాతో కైవసం చేసుకున్న తర్వాత, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కాస్త భిన్నంగా సేదతీరాడు. విదేశీ గడ్డపై సిరీస్ విజయాన్ని పురస్కరించుకుని, ఆక్లాండ్‌లోని ప్రఖ్యాత భారతీయ రెస్టారెంట్ 'శరవణ భవన్'లో గౌతీ భారతీయ భోజనాన్ని ఆస్వాదించాడు. ఈ సందర్భంగా రెస్టారెంట్ సిబ్బంది గంభీర్‌తో ఫోటో దిగి, దానిని తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు.ద"మరొక రోజు, మరొక అతిథి. ప్రపంచంలోనే నంబర్ వన్ వెజిటేరియన్ రెస్టారెంట్ అయిన ఆక్లాండ్‌లోని శరవణ భవన్‌లో గౌతమ్ గంభీర్ విందు చేశారు. చక్ దే ఇండియా" అంటూ ఆ ఫోటోకు క్యాప్షన్ జోడించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారతీయ క్రికెట్ అభిమానులు గంభీర్ సింప్లిసిటీని ప్రశంసిస్తున్నారు. అయితే, ఈ రెస్టారెంట్‌ను సందర్శించిన టీమిండియా బృందంలోని మొదటి వ్యక్తి గంభీర్ కాదు. అతడి కంటే ముందే భారత స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి కూడా ఇక్కడ భోజనం చేశారు. ఇటీవల తమ పర్యటనలో భాగంగా బాలీవుడ్ నటి యామీ గౌతమ్, ఆమె భర్త, ఫిల్మ్‌మేకర్ ఆదిత్య ధర్ కూడా ఈ రెస్టారెంట్‌ను సందర్శించారు. 1981లో పి. రాజగోపాల్ చెన్నైలో శరవణ భవన్‌ను స్థాపించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు భారతదేశంలో 30కి పైగా, విదేశాల్లో 40కి పైగా శాఖలతో ప్రపంచవ్యాప్తంగా శాఖాహార ప్రియుల మన్ననలు పొందుతోంది. దుబాయ్‌లో 2000 సంవత్సరంలో తొలి విదేశీ శాఖను ప్రారంభించిన ఈ సంస్థ, ఇప్పుడు అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి అనేక దేశాల్లో తన ప్రాబల్యాన్ని చాటుకుంటోంది. విదేశీ పర్యటనల్లో ఉన్న భారతీయులకు సొంత ఇంటి భోజనాన్ని గుర్తుచేస్తూ శరవణ భవన్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి గుండెపోటుతో మృతి

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, నవంబర్ 05 :



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సహాయ మలేరియా అధికారిగా పనిచేస్తున్న టి. వెంకటేశ్వర్లు (60) గురువారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించారు. మలేరియా అధికారి కార్యాలయంలో సబ్ యూనిట్ మలేరియా అధికారుల సమావేశంలో ఉండగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ కుమార్ హుటాహుటిన ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యంలో. డాక్టర్ మనోజ్ నివిఆర్ చేసిన అనంతరం కొంత కోలుకుని ఊపిరి తీసుకున్నారు. ఆసుపత్రిలోసాయంత్రం తీవ్ర గుండెపోటు మరోసారి రావడంతో ఆయన మరణించారు. కర్నూలు జిల్లాకు చెందిన ఆయనకు భార్యతో పాటు కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు సంతాపం తెలిపారు ..ఆయన మృతదేహాన్ని జిల్లా ఎన్జి జీవో సంఘం అధ్యక్షులు జే క్కుల మాధవ్ సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. సబ్ యూనిట్ అధికారులు బత్తుల కోదండరామిరెడ్డి, శ్రీధరు, రమేష్, మద్దయ్య, హరి కృష్ణ ,రామకృష్ణ, మధు, రాజేష్ తదితరులు నివాళులు అర్పించారు.

బుక్కరాయసముద్రంలో పోలింగ్ సరళిని పరిశీలించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు గారు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారు





కదిలించే వార్త, నవంబర్ 05

సింగనమల నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయసముద్రం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారితో కలిసి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు గారు సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలించి, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మండల టీడీపీ కన్వీనర్ లక్ష్మీనారాయణ గారు, మాజీ జెడ్పీటీసీ రామలింగారెడ్డి గారు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దీన్ గారు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు



అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 05 :

రాయదుర్గం నియోజవర్గం గుమ్మగట్ట మండలం రంగాచేడు పరిధిలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నాను. ప్రతి ఒక్కరూ వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని ప్రార్థన.

జిల్లాలో మూడు చోట్ల నవంబర్ 6న ఫ్రెష్ పోల్ నిర్వహణ..

-కూడేరు మండలం మరుట్ల గ్రామంలో పోలింగ్ స్టేషన్ నెం.8లో, పెద్దవడుగూరు మండలం చిత్రచేడు గ్రామంలో పోలింగ్ స్టేషన్ నెం. 46 ఉ 47లో ఫ్రెష్ పోల్ నిర్వహణ..

-ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనండి

- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, నవంబర్ 05 :

– రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో మూడు చోట్ల నవంబర్ 6న ఫ్రెష్ పోల్ నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. – నవంబర్ 5 వ తేదీన కూడేరు మండలం మరుట్ల గ్రామంలో పోలింగ్ స్టేషన్ నెం.8లోకి కొందరు వ్యక్తుల గుంపు ప్రవేశించి, బ్యాలెట్ పెట్టెను తొలగించి, ధ్వంసం చేసి, బ్యాలెట్ పేపర్లను చించివేశారని, ఈ సంఘటన జరగడానికి ముందే సుమారు 285 ఓట్లు పోలయ్యాయని, ఈ ఘటన సదరు పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ ప్రక్రియ యొక్క సమగ్రత మరియు విశ్వసనీయతను తీవ్రంగా దెబ్బతీసింది. అలాగే సుమారు 100 మంది వ్యక్తుల బృందం అనంతపురము జిల్లా, పెద్దవడుగూరు మండలం, చిత్రచేడు గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెం. 46 మరియు 47లోకి ప్రవేశించి, వెబ్ కెమెరాలు మరియు సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేశారు మరియు పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కలిగించారు. ఆ తర్వాత, వారు పోలింగ్ స్టేషన్ నెం. 46లో 382 బ్యాలెట్ పేపర్లపై మరియు పోలింగ్ స్టేషన్ నెం. 47లో 602 బ్యాలెట్ పేపర్లపై స్టాంపులు వేసి బ్యాలెట్ పెట్టెల్లో వేశారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని పై పోలింగ్ కేంద్రాలలో రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఫ్రెష్ పోల్ చేపట్టేందుకు నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కూడేరు మండలం మరుట్ల గ్రామంలో పోలింగ్ స్టేషన్ నెం.8లో, పెద్దవడుగూరు మండలం, చిత్రచేడు గ్రామం, పోలింగ్ స్టేషన్ నెం. 46 ఉ 47లో పూజ మరియు స్లూజ రెండింటికీ 06.11.2026న ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు తిరిగి పోలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలుపుతూ ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, శ్రీ సత్యసాయి జిల్లాఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్‌కు స్వస్తి పలుకుదాం!

-పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరం కృషి చేద్దాం!!

శ్రీ సత్య సాయి జిల్లా, కదిలించే వార్త, నవంబర్ 05 :

BRICKS సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు “ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్‌కు నో చెప్పండి (Say No to Single Use Plastic)” అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తిలోని రెవెన్యూ భవన్, PGRS హాల్ సమీపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గారు ప్రారంభించి, ప్లాస్టిక్ వ్యర్థాల నిల్వ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కంటైనర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానిని వివరిస్తూ, వాటి వినియోగాన్ని నివారించాలని, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ శ్రీమతి శశికళ, మండలి సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.





ప్రజలకు మా విజ్ఞప్తి ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను వినియోగించవద్దు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా వస్త్ర సంచులను ఉపయోగించండి. ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్దేశించిన కంటైనర్లలోనే వేయండి. పరిశుభ్రమైన పరిసరాలు, కాలుష్యరహిత పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించండి. “ప్లాస్టిక్‌ను నివారిద్దాం -- పర్యావరణాన్ని కాపాడుదాం -- భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం!”

చెన్నైలో వైఎస్ అనిల్ కుమార్తె వివాహ వేడుక.. ఒకే వేదికపై జగన్, సీఎం విజయ్, కేటీఆర్

-చెన్నైలో వైఎస్ కుటుంబ వివాహ వేడుకకు హాజరైన జగన్ దంపతులు

-నూతన వధూవరులు శ్రేయ-ఉజ్వల్‌ను ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు

-వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సీఎం విజయ్, నటి త్రిష

-సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పెళ్లి వేడుక ఫొటోలు

కదిలించే వార్త, నవంబర్ 05 :

వైనీపీ అధ్యక్షుడు జగన్, ఆయన అర్ధాంగి వైఎస్ భారతి చెన్నైలో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుక వలువురు రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖుల కలయికతో ఓ అరుదైన ఘట్టానికి వేదికైంది. వివరాల్లోకి వెళితే, జగన్ బంధువు వైఎస్ అనిల్ రెడ్డి కుమార్తె శ్రేయ వివాహం ఉజ్వల్‌తో చెన్నైలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జగన్ దంపతులు, వేదికపైకి వెళ్లి నూతన జంట శ్రేయ-ఉజ్వల్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుక ఓ అరుదైన రాజకీయ కలయికకు కేంద్రంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో పాటు తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, తెలంగాణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా హాజరయ్యారు. ముగ్గురు కీలక నేతలు ఒకే వేదికపై కనిపించడం అక్కడున్న వారిని ఆకర్షించింది. జగన్ తల్లి వైఎస్ విజయమ్మ, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఆయన తనయుడు ఎంపీ మిథున్ రెడ్డి తదితరులు ఈ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కాగా, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, ప్రముఖ నటి త్రిషతో కలిసి ఈ వేడుకకు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇరువురూ నూతన దంపతులను అభినందించారు. ఒకే వేదికపై రాజకీయ, వ్యాపార, సినీ రంగ ప్రముఖులు సందడి చేయడంతో ఈ వివాహ మహోత్సవానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.





చంద్రబాబుపై కేసులు.. సీబీఐ విచారణ పిల్‌పై హైకోర్టులో వాడివేడి వాదనలు

-సీఎం చంద్రబాబుపై సీఐడీ కేసుల బదిలీ పిల్‌పై విచారణ

-కేసులను సీబీఐకి అప్పగించాలని పిటిషనర్ అభ్యర్థన

-కేసుల్లో ఆధారాలు లేవని, ఇప్పటికే మూసివేశామని ప్రభుత్వ వాదన

-వాదనల అనంతరం విచారణను నవంబర్ 10కి వాయిదా వేసిన హైకోర్టు

కదిలించే వార్త, నవంబర్ 05 :

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై గతంలో సీఐడీ నమోదు చేసిన కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టులో విచారణ జరిగింది. నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా విచారణ జరిపించాలన్న ఈ పిల్‌పై గురువారం ఇరుపక్షాల వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ నేతృత్వంలోని ధర్మాసనం, తదుపరి విచారణను నవంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది. 2024లో రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత కొట్టి బాలగంగాధర తిలక్ ఈ పిల్ దాఖలు చేశారు. రాష్ట్రంలో అధికార మార్పిడి కారణంగా చంద్రబాబుపై నమోదైన కేసుల దర్యాప్తు నీరుగారిపోయే ప్రమాదం ఉందని, వాటిని పూర్తిగా మూసివేసే అవకాశం ఉందని పిటిషనర్ తన పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పిల్ విచారణలో ఉండగానే పలు కేసులను “వాస్తవ దోషాలు”గా (mistakes of fac) పరిగణించి సీఐడీ మూసివేయడాన్ని పిటిషనర్ సవాలు చేశారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూముల బదలాయింపు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ టెండర్లలో అవకతవకలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ, ఎక్సైజ్ పాలసీ నిర్ణయాలు, ఉచిత ఇసుక విధానం రూపకల్పన వంటి కీలకమైన కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరారు. దర్యాప్తు సమయంలో స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఎలక్ట్రానిక్ వరికరాలను సంబంధిత వ్యక్తులకు తిరిగి ఇవ్వకుండా విజయవాడ ఏసీబీ కోర్టును ఆదేశించాలని కోరుతూ ఒక మధ్యంతర పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది రంజిత్ వాదనలు వినిపిస్తూ, ఈ కేసుల్లో ఫిర్యాదుదారులుగా ఉన్నది ప్రభుత్వ అధికారులేనని, ప్రస్తుతం చంద్రబాబు అధికారంలో ఉండటంతో వారు కేసుల మూసివేత నివేదికలను సవాలు చేయడానికి ముందుకు రావడం లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో కేసులపై స్వతంత్ర దర్యాప్తు జరిగేలా చూడాలని కోర్టు జోక్యాన్ని కోరడం తప్ప పిటిషనర్‌కు మరో మార్గం లేదని ఆయన వాదించారు. కేసు స్టేటస్ చార్ట్ ప్రకారం, ఇప్పటికే పలు కేసుల్లో సీఐడీ క్లోజర్ రిపోర్టులు దాఖలు చేయగా, వాటిని కోర్టులు ఆమోదించాయని తెలిపారు. అసైన్డ్ భూముల కేసులో ఒక ఫిర్యాదుదారు, కేసు మూసివేతకు నిరభ్యంతర పత్రం (మీజ) ఇవ్వాలని సీఐడీ-సిట్ అధికారులు తనపై ఒత్తిడి తెచ్చారని ఆరోపిస్తూ నిరసన పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. పరిస్థితులను బట్టి దర్యాప్తును ఆదేశించే అధికారం రాజ్యాంగబద్ధమైన కోర్టుగా హైకోర్టుకు ఉందని, నిర్దోషిగా తేలిన తర్వాత కూడా లేదా నిష్పాక్షిక విచారణ కోసం కేసును సీబీఐకి బదిలీ చేయవచ్చని వాదించారు. గత నెల విచారణ సందర్భంగా ప్రభుత్వం, సీఐడీ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ మరోసారి వాదనలు వినిపించారు. ఈ పిల్‌ను కొట్టివేయాలని కోరారు. చంద్రబాబుపై నమోదైన కేసుల్లో తగిన ఆధారాలు లభించలేదని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విజయవాడ ఏసీబీ కోర్టులో తుది నివేదికలు దాఖలు చేసిందని ఆయన తెలిపారు. ఆ నివేదికలను పరిశీలించిన ఏసీబీ కోర్టు కేసులను మూసివేయాలని ఆదేశించిందని హైకోర్టుకు వివరించారు. ఈ కేసుల మూసివేతను సవాలు చేస్తూ కొందరు వ్యక్తులు ఇప్పటికే హైకోర్టులో రివిజన్ పిటిషన్లు దాఖలు చేశారని తెలిపారు. ఈ వరిణామాల నేపథ్యంలో, ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో విచారించడానికి ఇక ఏమీ మిగలలేదని, కాబట్టి ఈ పిల్‌ను నిరర్థకమైనదిగా వరిగణించి కొట్టివేయాలని రోహత్గీ వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తదుపరి విచారణను వాయిదా వేసింది.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710